జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

**కావలెను**

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

**పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి**

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.

సంపుటి 15 సంచిక 299 విశాఖపట్నం | సోమవారం 26 జూన్2023 | 8 పేజీలు | వెల : 5.00

## ఎమర్జెన్సీ.. రాజ్యాంగ విలువలకు

# పూర్తి వ్యతిరేకం: మోడీ



న్యూఢిల్లీ : భారత దేశ చరిత్రలో 21 నెలల కాలంలో మరిచిపోలేని కాలమని, ఇది రాజ్యాంగ విలువలకు పూర్తిగా వ్యతిరేకమని ప్రధాని మోడీ పేర్కొన్నారు. 1975, జూన్ 25న మాజీ ప్రధాని ఇందిరాగాంధీ భారత్‌లో ఎమర్జెన్సీ విధించిన సంగతి తెలిసిందే. ఎమర్జెన్సీకి 48వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని మోడీ ఆదివారం పై విధంగా ట్వీట్ చేశారు. "ఎమర్జెన్సీని ఎదిరించి, మన ప్రజాస్వామ్య స్ఫూర్తిని పటిష్టం చేసేందుకు కఅషి చేసిన ధైర్యవంతులందరికీ నేను నివాళు లర్పిస్తున్నాను. మన చరిత్రలో ఒక మరపురాని కాలంగా మిగిలిపోయింది, మన రాజ్యాంగ విలువలకు పూర్తి విరుద్ధంగా ఉంది" అని ప్రధాని పేర్కొన్నారు. బిజెపి కూడా ఇందిరాగాంధీ ఫోటోతో "భారత ప్రజాస్వామ్యంలో చీకటి అధ్యాయం" అని పోస్టర్‌ని ట్వీట్ చేసింది. నిరంకుశ పాలకులు ప్రకటించిన ఎమర్జెన్సీ ప్రజాస్వామ్యం, మానవ హక్కులను దెబ్బతీశాయని, ఇది ఒక నిర్దిష్ట కుటుంబం, రాజకీయ పార్టీ అహంకారం, అధికారాన్ని అంటిపెట్టుకోవాలనే కోరిక అంటూ మరో కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీ ట్వీట్ చేశారు. కేంద్రమంత్రులు రాజ్‌నాథ్ సింగ్, కిరణ్ రిజిజు, ప్రహ్లాద్ జోషి, నితిన్ గడ్కరీలు కూడా ట్వీట్లు చేశారు.

## పార్టీ పటిష్టత చెందాలంటే భావజాలం అవసరం: పవన్



రాజోలు: పార్టీ పటిష్టత చెందాలంటే భావజాలం అవసరమని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. అంబేద్కర్ కోనసీమ జిలా రాజోలు జనసేన నేతల సమావేశంలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ%ా% ఉభయగోదావరి జిల్లాలోని 34 స్థానాల్లో వైసీపీ ఒక్క స్థానం కూడా గెలవకూడదని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. కుల ప్రాతిపదికన రాజకీయం చేస్తే వ్యవస్థ నాశనం అవుతుందని.. వైసీపీ ఇదే చేస్తుందని ఆరోపించారు. గత ఎన్నికల్లో రాజోలులో వెలిగిన చిరుదీపం కడప రాజంపేట వరకు వెలుగుతుందన్నారు. 5 వేల కోట్ల రూపాయలు తిన్న వాడు పరి పాలిస్తున్నాడని విమర్శించారు. రాజకీయాల్లో మూడో వంతు మహిళలు ఉండాలన్నారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో జనసేన ముందుంటుందని తెలిపారు. పార్టీలో వర్గాలు ఉండటం తప్పుకాదు.. అయితే పార్టీని దిగజార్చే విధంగా ఉండకూడదన్నారు.





## పార్టీలను అదే భయం వెంటాడుతోందా.?

అమరావతి: పదేళ్లు అధికారం ఇవ్వాలని పవన్ కల్యాణ్, వచ్చే ఎన్నికల్లో 175 సీట్లూ గెలవాలని చంద్రబాబు నాయుడు ఏపీలో జోరుగా ప్రచారం చేస్తున్నారు. మరి 175 సీట్లు టీడీపీ గెలిస్తే జనసేన సంగతేంటి? రెండు పార్టీల మధ్య పొత్తు లేనట్టేనా? పొత్తుల ప్రచారం లాభం కంటే కీడు ఎక్కువ చేస్తోందనే భయం రెండు పార్టీలకు పట్టుకుందా? వచ్చే ఎన్నికల్లో ఎవరి దారి వారిదేనా? రోజు తెల్లారుతూనే ఉంది, సూర్యుడు ఉదయిస్తున్నాడు, అస్తమిస్తున్నాడు కాని, ఏపీలో విపక్షాల మధ్య పొత్తు మాత్రం పొడవటం లేదు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా చూస్తామనే మాటలు వినిపిస్తున్నా, ఆ దిశగా చేస్తున్న ప్రయత్నాలకు ముందడుగు పడటం లేదు. తాజా పరిణామాలు చూస్తుంటే టీడీపీ, జనసేన ప్రయాణం ఎవరికి వారే యమునాతీరే అన్న చందంగా కనిపిస్తోంది.ఏది ఏమైనా 2024 ఎన్నికల్లో ఎలాగైనా అధికారం దక్కించుకోవాలని టీడీపీ, జనసేన తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. 2019 ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసి ఘోర పరాజయాన్ని చవిచూసిన టీడీపీ మరోసారి ఆ తప్పు చేసేందుకు సిద్ధంగా లేదన్నది వాస్తవం. అందుకోసమే బలమైన ఓటు బ్యాంకు ఉన్న పవన్ కల్యాణ్ పార్టీకి స్నేహహస్తాన్ని అందించే ప్రయత్నం చేస్తున్నారు. వైసీపీ విషయంలో టీడీపీ, జనసేన రెండు పార్టీలది ఒకే వైఖరి కనిపిస్తోంది. రోడ్లు, రాజధాని, రైతుల సమస్యలు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వంటి అంశాలపై చంద్రబాబు మాటలే పవన్ కూడా చాలాసార్లు వల్లెవేశారు. సీఎం జగన్‌పై వ్యతిరేకంగా ఉన్న పవన్ తమతో కలిస్తే అధికారం ఖాయమని చంద్రబాబు భావించారు. ఆ దిశగా పావులు కూడా కదిపారు. అయితే ఇప్పుడు ఆయన వైఖరిలో మార్పు కనిపిస్తోంది. వచ్చే ఎన్నికల్లో 175కు 175 స్థానాలు మనమే గెలవాలని కార్యకర్తలకు ఉద్బోధించడం చూస్తుంటే పొత్తులకు ఇక దూరంగా ఉండటమే బెటరనే ఆలోచనలో చంద్రబాబు ఉన్నట్టు కనిపిస్తోంది. ఇదిలా ఉంటే అటు పవన్ తీరులోనూ మార్పు కనిపిస్తోంది. మూడు నెలల క్రితం వరకు పవన్ కల్యాణ్ సీఎం పదవికి తనకు అర్హత లేదని మాట్లాడారు. వారాహి యాత్ర సమయానికి మాత్రం పవన్ కల్యాణ్ వ్యవహార శైలి పూర్తిగా మారిపోయింది. టీడీపీతో పొత్తు ఉండదనే విధంగా జనసేనకు అధికారం ఇవ్వండంటూ కోరుతున్నారు. అందుకోసం ఉభయగోదావరి జిల్లాల నుంచి శ్రీకారం చుడుతున్నానని ప్రకటించారు. మొత్తానికి తాజా రాజకీయ పరిణామాలు చూస్తుంటే పొత్తుల చర్చలు, మాటలు మేలు కంటే కీడే ఎక్కువ చేస్తున్నాయనే భావన టీడీపీలోనే కాదు జనసేనలోనూ కనిపిస్తోంది. కాని, రాజకీయాల్లో ఏది శాశ్వతం కాదు కదా, ఎన్నికల వచ్చేలోపు ఏమైనా జరగొచ్చు.

## మణిపూర్‌లో సైన్యాన్ని చుట్టుముట్టిన..

# 1200 మంది మహిళా బృందం



ఇంఫాల్ : మణిపూర్‌లోని ఇథమ్ గ్రామంలో 1,200 మందికి పైగా మహిళల నేతృత్వంలోని గుంపు చుట్టుముట్టిన తరువాత భారత సైన్యం ఆదివారం 12 మంది ఉగ్రవాదులను విడుదల చేసింది. ఇంఫాల్ ఈస్ట్‌లోని ఇథమ్ లో మిలిటెంట్లు దాక్కున్నారనే సమాచారంతో సైనికులు గ్రామాన్ని చుట్టుముట్టాయి. అయితే విషయం తెలుసుకున్న గ్రామస్తులు మహిళల నేతృత్వంలో సుమారు 1200 నుంచి 1500 మంది ఆర్మీ వాహనాలను చుట్టుముట్టారు. వాహనాలను ముందుకు వెళ్లకుండా అడ్డుకున్నారు. అయితే తమకు అడ్డుకోవద్దని సైన్యం హెచ్చరించినప్పటికీ ఆందోళనకారులు వెనక్కి తగ్గలేదు. కొన్ని గంటలపాటు పరిస్థితి అలాగే కొనసాగడంతో అధికారులు రంగంలోకి దిగారు. పరిస్థితి చేయిదాటిపోకముందే 12 మంది మిలిటెంట్లను వదిలేయాలని నిర్ణయం తీసుకున్నారు. దీంతో ఎలాంటి హింసాత్మక ఘటనలు చోటుచేసుకోకుండానే ఉద్రిక్త పరిస్థితి సద్దుమణిగింది. అనంతరం గ్రామంలో పెద్ద సంఖ్యలో ఆయుధాలు, మందుగుండు సామాగ్రిని సైనికులు స్వాధీనం చేసుకున్నారు.అయితే గ్రామస్తులు ఎదురుతిరగడంతో మెయితీ వర్గానికి చెందిన మిలిటెంట్ గ్రూప్ కంగ్లీ యావోల్ కన్నా లుప్ సభ్యులు తప్పించుకున్నారు. వారిలో మొయిరంగథెం తంబా కూడా ఉన్నాడని అధికారులు వెల్లడించారు. అతడు 2015లో 6 డోగ్రా రెజిమెంట్‌పై జరిగిన దాడితో సహా అనేక ఘటనల్లో ప్రధాన సూత్రధారి అని తెలిపారు. రాష్ట్ర రాజధాని రాష్ట్రంలో మెయిటీ, కుకీ తెగల మధ్య మొదలైన ఘర్షణలతో మణిపూర్‌లో ఉద్రిక్తపరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ ఘర్షణల్లో 100 మందికి పైగా మరణించగా, వేలాది మంది నిరాశ్రయులయ్యారు.

## మా సాయం కోరుతూ మమ్మల్నే ఆక్షేపిస్తారా? కేజ్రీవాల్‌పై ఫైర్..!



న్యూఢిల్లీ: విపక్షాల ఐక్యతపై ఢిల్లీ ముఖ్యమంత్రి, 'ఆప్' నేత అరవింద్ కేజ్రీవాల్ చేస్తున్న ప్రకటనలపై కాంగ్రెస్ సీనియర్ నేత అజయ్ మాకన్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. విపక్షాల ఐక్యతను వేగవంతం చేసేలా కేజ్రీవాల్ ప్రకటనలు లేవని, విపక్ష ఐక్యతా యత్నాలను దెబ్బతీసి బీజేపీకి మేలు చేయడమే లక్ష్యంగా ఉన్నాయని ఆరోపించారు. ఆర్డినెన్స్‌పై ఓవైపు కాంగ్రెస్ సాయం ఆశిస్తున్నట్టు కనిపిస్తూనే, మరోవైపు నిస్సిగ్గుగా తమ పార్టీ చీఫ్‌లను ఆప్ అపహాస్యం చేస్తోందని అన్నారు."ఆయన మంత్రులు మా సాయానికి ముందస్తు విజ్ఞప్తులు చేశారు. మరోవైపు విపక్ష పార్టీల సమావేశం రోజే ఆప్ ప్రతినిధి బహిరంగానే మాపై (కాంగ్రెస్) విమర్శలు గుప్పించారు. అలయెన్స్ కోరుకునే పద్ధతి ఇదేనా అని కేజ్రీవాల్ అడుగుతున్నాను" అని మాకెన్ ట్వీట్ చేశారు. ఆర్డినెన్స్‌పై కేజ్రీవాల్ తమ మద్దతు కోరుతున్నారనీ, ఇదే సమయంలో రాజస్థాన్‌లోని తమ నేతలు అశోక్ గెహ్లాట్, సచిన్ పైలట్‌ను విమర్శిస్తున్నారని, ఇదేం పద్ధతని నిలదీశారు. గత కొద్ది వారాలుగా కేజ్రీవాల్ రాజకీయ యుక్తులు అనేక సందేహాలకు తావిస్తున్నాయని అన్నారు. అవినీతి ఆరోపణలపై ఆయన సహచరులిద్దరు జైలుకు వెళ్లారని, తాను అరెస్టు కాకుండా తప్పించుకునేందుకు కేజ్రీవాల్ ఎదతెరిపిలేని ప్రయత్నాలు చేస్తున్నారని మాకెన్ ఆరోపించారు. ఇందులో భాగంగానే బీజేపీకి ఫేవర్ చేసేందుకు విపక్షా ఐక్యతా యత్నాలను దెబ్బతీసే ప్రయత్నాలు కేజ్రీవాల్ చేస్తున్నారని ఆరోపించారు. విపక్షాల ఐక్యతను వేగవంతం చేసేలా ఆయన చర్యలు లేవని తప్పుపట్టారు.

అవినీతి సొమ్ముతో...

కేజ్రీవాల్ అవినీతి సొమ్ములతో పలు రాష్ట్రాల్లో ప్రచారం సాగించి, కాంగ్రెస్‌ను దెబ్బయడం ద్వారా బీజేపీకి మేలు చేశారని మాకెన్ విమర్శించారు.

(మిగతా 6లో..)

జై భీమ్

మీరేంతో మీకంత - మేమేంతో మాకంత

రాష్ట్రాలలో ఉన్న OC వర్గాలు రిజర్వేషన్స్ వలన ఆ వర్గాలకు నష్టం జరుగుతోందని బాధపడుతున్నారు

అందువల్ల

అన్ని వర్గాలకు సమన్యాయం జరగాలంటే... అంబేడ్కర్ ప్రతిపాదించిన జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్స్ కల్పించి అన్ని కులాలను ABCD లుగా విభజించి సమన్యాయం చేయడానికి 75 సం.ల తరువాత మొట్టమొదటి సరిగా AP,TS లో ఉన్న 1,20,000 మంది PARS సభ్యులు మద్దతు ఇస్తున్నారు

మరి మీరు కూడా www.puleambedkarrajyadhikarasamithi.com వెబ్సైట్ ద్వారా మెంబర్ గా చేరి మద్దతు తెలుపగలరా ?

శివ భాగ్యరావు బహుజన్,IRS-vrs
నేషనల్ కన్వీనర్

పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)

జై పూలే | జై భీమ్ | జై బహుజన్ | జై భారత్

## అరాచక పాలనను అంతం చేయడమే లక్ష్యం: టిడిపి ఎస్సీ సెల్ నేతలు



పర్చూరు, జూన్ 25, ప్రజాపాలన : జగన్ అరాచక పాలన ను అంతమొందించడమే లక్ష్యంగా, ఈనెల 27న మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో, జరిగే మాలల ఆత్మీయ సమావేశాన్ని, జయప్రదం చేయాలని, తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నేతలు పిలుపునిచ్చారు. ఆదివారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో, జరిగిన సమావేశంలో వారు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ స్టేట్ ప్రధాన కార్యద ర్శి దేవతోటి సుందర్రావు, తెలుగుదేశం పార్టీ పర్చూరు మండలాధ్యక్షులు షంషుద్దీన్, ఎస్సీ సెల్ పర్చూ రు నియోజకవర్గ అధ్యక్షులు అధ్యక్షులు రాయని ఆత్మారావు, టిడిపి సీనియర్ నేత రవిచంద్ర లు మాట్లాడుతూ, మాలల ఆత్మగౌరవం చాటేందుకు, అందరూ సంఘటితం కావాలన్నారు. తెలుగుదేశం పార్టీ అభివృద్దే లక్ష్యంగా, మాలలు పాటుపడాలన్నారు. 27న జరిగే సమావేశానికి ఇంటికి ఒకరు చొప్పున, చలో మంగళగిరికి కదిలి రావాలన్నారు. మాలల సంక్షేమం,అభివృద్ధి, తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమన్నారు. అరాచక పాలన సాగిస్తున్న జగన్ కు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెబుతాం అన్నారు. కార్యక్రమంలో చిన్నగంజాం మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు దేవరపల్లి రాజేష్, ఇంకొల్లు ,పర్చూరు, యద్దనపూడి ల అధ్యక్షులు చంద్రశేఖర్, గిరి,కనకారావు లు మార్టూరు జనరల్‌సెక్రెటరీ కోటి, ఉపాధ్యక్షులు రత్నం, నాయకులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు సంచలన నిర్ణయం...

- ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో అమల్లోకి తక్షణ ఎఫ్ఐఆర్ నమోదుకు ముందస్తు దర్యాప్తు కూడా అవసరం లేదు
- సమానత్వం కోసం వీరు చేస్తోన్న పోరాటం ముగియలేదు
- పిటిషన్ విచారణ సందర్బంగా త్రిసభ్య ధర్మాసనం కీలక వ్యాఖ్యలు
- హర్షం వ్యక్తం చేసిన పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): సుప్రీం కేసుల్లో యథావిధిగా తక్షణ అరెస్ట్ అమలుకు కోర్టు సంచలనం నిర్ణయం తీసుకుంది.ఎస్సీ, ఎస్టీ వేధింపుల కేసుల్లో 2018లోఇచ్చిన తీర్పును వెనక్కి తీసుకుంది. గతేడాది మార్చి 20న ఇచ్చిన తీర్పు పునః సమీక్ష కోరుతూ కేంద్రం దాఖలుచేసిన పిటిషన్ ను విచారించిన సర్వోన్నత న్యాయస్థానం.. గత ఉత్తర్వులను రీకాల్ చేస్తున్నట్టుప్రకటించింది. అంటే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ అమల్లోకి వస్తుంది. అలాగే ఎఫ్ఐఆర్ నమోదుకు ముందస్తు దర్యాప్తు కూడా అవసరంలేదు. పిటిషన్ విచారణ సందర్భంగా త్రిసభ్య ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది.దేశంలో ఎస్సీ, ఎస్టీలు ఇప్పటికీ సామాజికవివక్షను ఎదుర్కొంటున్నారని పేర్కొంది.సమానత్వం కోసం వీరు చేస్తోన్న పోరాటం ముగియలేదని వ్యాఖ్యానించింది.

## పల్నాడు జిల్లా ఐటీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శిగా పెంటాల శివప్రసాద్ నియామకం

**నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు**



పల్నాడు జిల్లా .నరసరావుపేట. జూన్ 25 (ప్రజాపాలన ప్రతినిధి): రొంపిచర్ల మండలం కొనకంచివారిపాలెం గ్రామానికి చెందిన పెంటాల శివప్రసాద్ ను పల్నాడు జిల్లా ఐటీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమిస్తూ జిల్లా పార్టీ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది.ఐటీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం శివ ప్రసాద్ నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబును పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తన నియమకానికి సహకరించినందుకు పూలదండ వేసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.ఏ5సందర్భంగా డా.చదలవాడ మాట్లాడుతూ.........తీసుకున్న పదవికి న్యాయం చేయాలని సోషల్ మీడియాలో నియోజకవర్గంలో పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలను ప్రచారం చేసి పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు.వైసీపీ వైఫల్యాలను సోషల్ మీడియా వేదికగా ఎండగట్టి వైసీపీ నాయకులు దుర్మార్గాలను ప్రజలకు తెలపాలన్నారు.పార్టీ అప్పగించిన బాధ్యతలను బాధ్యతాయుతంగా నిర్వహించి భవిష్యత్తులో ఇంకా మంచి పదవులు పొందేలా కష్టపడి పని చేయాలన్నారు.పేరుకు పదవులు తీసుకుని పనిచేయడంలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కడియాల రమేష్,మొండితోక రామారావు,పోనుగోటి సాంబశివరావు, తాతయ్య,బొట్ల నాగేశ్వరరావు, పోనుగోటి శ్రీనివాస్ రావు,హనుమ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మాలలకు ప్రాధాన్యతను ఇవ్వని ఏ పార్టీకైనా..

# వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతాం

### మాలమహానాడు జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్ కుమార్

పల్నాడు జిల్లా. వినుకొండ .జూన్ 25 (ప్రజాపాలన ప్రతినిధి):మాలలకు ప్రాధాన్యతను ఇవ్వని ఏ పార్టీకైనా వచ్చే ఎన్నికలలో తగిన బుద్ధి చెబుతామని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు గోళ్ళ అరుణ్ కుమార్ అన్నారు. ఆదివారం వినుకొండ పట్టణంలో స్థానిక కాలువ సెంటర్ నుండి బస్టాండ్ మీదుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి భారీ ర్యాలీతో స్తూపం సెంటర్లో గల సిపిఐ కార్యాలయంలో జరిగిన మాల మహానాడు వినుకొండ నియోజకవర్గం మాలల ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గోళ్ల అరుణ్ కుమార్ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు డా గోదా జాన్ పాల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు హేమా ప్రసాద్ ఈ యొుక్క సమావేశానికి నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు గ్రామ కమిటీతో పాటు ఉద్యోగస్తులు పాల్గొన్నారు ఈ సమావేశంలో నూతన కమిటీలో భాగంగా లిపల్నాడు జిల్లా ఉపాధ్యక్షులుగా కొండ్రు విజయ్ ని, వినుకొండ నియోజకవర్గం అధ్యక్షులుగా కీర్తిపాటి వెంకటేశ్వర్లు ని శావల్యపురం మండల మహిళా అధ్యక్షురాలిగా నక్క శ్రీదేవినిలి ఈ సమావేశంలో ఎంపిక చేస్తూ నియామక పత్రాలను అందజేయడం జరిగింది ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో మాలలపై దాడులు పెరిగిపోయాయని మాలలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే ఆయా రాజకీయ పార్టీలు వాడుకుంటున్నాయని సముచిత స్థానాలు ఆయా రాజకీయ పార్టీలలో మాలలకు ఇవ్వటంలో విఫలం చెందారని, ఈ నియోజకవర్గంలో మాలల ఐక్యత కోసం వారి సమస్యల పరిష్కారం కోసం నూతన కమిటీ పని చేస్తుందని నూతనంగా ఎంపిక కాబడిన వీరికి గతంలో నియోజకవర్గాలలో మండలాలలో పనిచేసిన అనుభవం ఉందని చిత్తశుద్ధితో పనిచేసే ఎవరికైనా ఈ కమిటీలు అవకాశాలు ఉంటాయని జాతి కోసం పనిచేయడంలో ప్రతి ఒక్కరు కష్టపడి మాలలను గుర్తించిన పార్టీలకు వ్యతిరేకంగా పనిచేస్తూ ఆ పార్టీలలో ఉన్న మాలల ఆత్మగౌరవం కోసం కృషి చేయాలని మాలలను గుర్తించలేని ఏ పార్టీకైనా పుట్టగతులు ఉండవని హెచ్చరించారు తదుపరి రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు డా గోదా జాన్ పాల్ మాట్లాడుతూ కమిటీలో పనిచేసే ప్రతి ఒక్కరు తమ తమ కుటుంబాలకు ఇవ్వాల్సిన సమయాన్ని ఖర్చు పెట్టాల్సిన రూపాయిని ఈరోజు జాతి ప్రయోజనాల కోసం ఖర్చుపెట్టి తిరుగుతున్నారని అలాంటి నీతి కలిగిన నాయకులను నియోజకవర్గంలో అందరూ



ఆదరించాలని ఎంతటి సమస్యనైనా పార్టీలకతీతంగా పరిష్కారానికి కృషి చేస్తామని భవిష్యత్తులో ఈ పల్నాడు ప్రాంతంలో మాలల సత్తా చూయించేందుకు బహిరంగ సభను వచ్చే నెలలో నిర్వహిస్తామని నూతనంగా ఎంపిక కాబడిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేస్తూ జాతి ప్రయోజనాల కోసం పనిచేయాలని తెలియజేశారు ఈ యొక్క ఆత్మీయ సమావేశానికి నియోజకవర్గంలోని నలుమూలల నుండి విచ్చేసిన మాల రక్తసంబంధికులకు మాల కుల పెద్దలకు మాల ఉద్యోగస్తులకు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు ప్రధానంగా కమిటీలోని అన్ని మండలాల నాయకులతో పాటు నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు ఏర్రయా, కొమ్మ తోటి కృపయా, నియోజకవర్గ ప్రచార కార్యదర్శి విజయేందర్రావు, నియోజకవర్గ వర్కింగ్ అధ్యక్షులు గుడిపూడి ఏసురత్నం, నియోజకవర్గ సెక్రటరీ గుండా బత్తిని రఘు తో పాటు వినుకొండ మండల ట్రెజరర్ గా తొట్టెంపూడి ఏసుబాబుని, వినుకొండ మండల యూత్ అధ్యక్షులుగా పిడతల ప్రసన్నని ఎంపిక చేస్తూ నియామక పత్రాలు అందజేయడం జరిగింది తదితరులు పాల్గొన్నారు. ...

## ఏలూరి ఉచిత మెగా కంటి వైద్య శిబిరంలో ఆదిత్య పరీక్ అసమాన సేవ




మార్టూరు, జూన్ 25, ప్రజాపాలన : చిరుప్రాయం లోనే సమాజానికి తన వంతు కర్తవ్యంగా, సేవ చేయాలనే లక్ష్యంతో ఉన్న ఆ విద్యార్థికి, నోవా అగ్రీ గ్రూప్ ఆధ్వర్యంలో,అందత్వ నివారణ సంస్థ సౌజన్యంతో, ఏలూరిచారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, మార్టూరు కేంద్రంగా నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరంలో విశేష సేవలందించారు. హైద రాబాదులోని బంజారాహిల్స్ మెరిడియన్ స్కూల్‌లో, ఇంటర్ విద్యార్థి ఆదిత్యపరీక్ చిన్ననాటి నుంచి సేవాగుణాన్ని అలవర్చుకున్నారు. సమాజంలోని రుగ్మతల పట్ల, ప్రజా చైతన్యానికి, వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, సమాజ హితం కోసం అహర్నిశలు పాటు పడుతున్నాడు. కంటి వైద్య శిబిరంలో, వృద్ధులకు, ప్రజలకు కంటిచూపు పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు,సూచనలపై అవగాహన కల్పించారు. చిన్నతనంలోనే తాను చేస్తున్న సేవలకు పలువురు అభినందించారు.

## ప్రతిభే అవార్డులకు ప్రామాణికం కావాలి!



గుంటూరు ప్రజా పాలన ప్రతినిధి: అవార్డులు ఎవరికిచ్చినా ప్రతిభ ప్రామాణికంగానే ఇవ్వాలని, అవార్డు ప్రకటించాక ఆ అవార్డుపై విమర్శలు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఆయా సంస్థలపైనే వుందని నాటకరంగ ప్రముఖులు, నట కంఠీరవ బిరుదాంకితులు తుర్లపాటి రాధాకృష్ణమూర్తి అన్నారు. గుంటూరు సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ హాలులో ఆదివారం ఉదయం నవ్యాంధ్ర రచయితల సంఘం గుంటూరుజిల్లా శాఖ ఆధ్వర్యంలో 'కవిమిత్రుల కలయిక-కవి సమ్మేళనం' కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ-ద్రౌపది పాత్రతో నాటక రంగంలో ప్రవేశించానని, తర్వాత దుర్యోధనుడి పాత్ర కొన్ని వేలసార్లు పోషించానని అన్నారు. ఎన్నో అవార్డులు, ప్రశంసలు పొందానని, అప్పట్లో అవార్డులపై ఎప్పుడూ విమర్శలు వచ్చేవి కాదన్నారు. నాటకరంగంలో కొనసాగుతూనే జంధ్యాల పాపయ్యశాస్త్రి, గుర్రం జాషువా గార్ల పద్యాల సాహచర్యంతో పద్యాలు కూడా రాయగలిగానని ఆయన అన్నారు.సభకు అధ్యక్షత వహించిన డా. తూములూరి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ-ప్రతిమాసం ఒక మంచి పుస్తకాన్ని సమీక్షిస్తూ, కవి సమ్మేళనం నిర్వహిస్తున్నామని, కవిసమ్మేళనంలో పాల్గొనే కవులకు ప్రోత్సాహకాలందిస్తున్నామన్నారు. 'శ్యామ' పుస్తక అనువాదకులు కందిమళ్ళ శివప్రసాద్ మాట్లాడుతూ- భారతం, రామాయణం అనువాద కావ్యాలేనన్నారు. మన పురాణ గ్రంథాలన్నీ అనువాదాలే నన్నారు. డా.వంగిపురపు శారదాదేవి రవీంద్రనాథ్ ఠాగోర్ 'శ్యామ' తెలుగు అనువాద పుస్తకాన్ని సమీక్షిస్తూ-రవీంద్రనాథ్ ఠాగోర్ రచనలు చదివినవారు భావోద్వేగానికి లోనుకాకుండా వుండలేరన్నారు. తెలుగు అనువాదం మరింత భావేద్వేగానికి గురిచేసిందన్నారు. నవ్యాంధ్ర రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి కలిమిశ్రీ మాట్లాడుతూ-కొత్తతరాన్ని ప్రోత్సహించకపోతే భవిష్యత్తరాల సాహితీరంగమంతా శూన్యంగా మారే ప్రమాదముందన్నారు. నవ్యాంధ్ర రచయితల సంఘం కొత్త కవుల్ని, రచయితల్ని తయారు చేసే ప్రధాన లక్ష్యంతోనే పని చేస్తుందన్నారు. అనంతరం జరిగిన కవి సమ్మేళనంలో సౌపాటి ప్రభాకర్, ఆళ్ళ నాగేశ్వరరావు, రహీమ్ సాహెబ్, కారంచేటి విజయ్ కుమార్, గోలి హనుమచ్ఛాస్త్రి, తాటికోల పద్మావతి, యక్కంటి పద్మావతి, మన్నం వెంకటగురువు, కొణతం నాగేశ్వరరావు, కె. లీలాకృష్ణ, బాబూ మస్తాన్, పింగళి భాగ్యలక్ష్మి, మండే సుబ్రహ్మణ్యం పాల్గొని తమ కవితల్ని వినిపించారు. ఉత్తమ కవిత రాసిన మండే సుబ్రహ్మణ్యంని ముఖ్య అతిథి తుర్లపాటి రాధాకృష్ణమూర్తి చేతుల మీదుగా నగదు బహుమతితో సత్కరించారు. ముఖ్యఅతిథిని నిర్వాహకులు విలువైన పుస్తకం, శాలువాతో సత్కరించారు. బండికల్లు జమదగ్ని కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## మార్టూరులో ఏలూరి కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

**సేవే లక్ష్యంగా ఏలూరి ట్రస్ట్ సేవలు.. వక్తలు.. పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలు శిబిరానికి 1214 మంది హాజరు, -612 మందికి శస్త్ర చికిత్సలకు రిఫర్**




మార్టూరు(పర్చూరు), జూన్ 25, ప్రజాపాలన : ఏలూరి చారిటబుల్ ట్రస్ట్, నోవా అగ్రి గ్రూప్స్ ల సంయుక్త ఆధ్వర్యం లో, శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో, పర్చూరు నియోజకవర్గ పరిధిలోని, మార్టూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో, నిర్వహించిన ఉచిత కంటి మెగా వైద్య శిబి రానికి, విశేషస్పందన లభించింది. వైద్య శిబిరానికి 1214 మంది హాజరు కాగా, 612 మందిని శస్త్ర చికిత్సకు వైద్యులు రిఫర్ చేశారు. తొ లుత స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి, ఏలూరి నాగేశ్వర రావు చిత్రపటానికి, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించా రు. అనంతరం కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో బీపీ, షుగర్, రక్త పరీక్షలు నిర్వహించి, అనంతరం కంటి పరీక్షలు చేపట్టారు. ఉద యం 7 గంటలకు ప్రారంభమైన ఓపి, మధ్యాహ్నం మూడు గంటల వరకు కొనసాగింది. మహిళలకు, వృద్ధులకు వేరు వేరు గా ఓపి ని, క్యూ లైన్ల ను ఏర్పాటు చేసి, ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మార్టూరు మండల అధ్యక్షు డు తాటి నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి రజాక్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కామేపల్లి హరిబా బు, కామినేని జనార్ధన్, మార్టూ రు మండల మహిళాధ్యక్షురాలు ఉప్పుటూరి రమాదేవిలు మాట్లాడుతూ, ప్రజాసేవే లక్ష్యంగా, ఎమ్మె ల్యే ఏలూరి గత 15 ఏళ్లుగా, పార్టీలకతీతంగా, ప్రజలకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నార న్నారు. అంధత్వ నివారణే లక్ష్యంగా, ఉమ్మడి ప్రకాశం జిల్లా వ్యాప్తంగా, ప్రజలకు ఉచిత కంటి వైద్యశిబిరాలు నిర్వహిస్తుండటం ప్రశంసనీయమన్నారు. ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందిం చటమే లక్ష్యంగా, మోకాళ్ళ ఆపరేషన్లు, కంటి వైద్య శిబిరాలు, మెడికల్ క్యాంపులు నిర్వహిస్తూ, సమాజసేవలో ఎమ్మెల్యే ఏలూరి అగ్రభాగాన నిలిచి ఉండటం, తమకెంతో గర్వంగా ఉందన్నారు. లక్ష మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు అందించాలనే లక్ష్యంతో, కంటి వైద్య పరీక్షల క్యాంపులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ క్యాంపులో హైదరాబాదు లోని బంజారా హిల్స్ మెరిడియన్ స్కూల్ లో ఇంటర్ విద్యార్థి ఆదిత్య పరీక్ వాలంటీర్‌గా సేవలందించారు. వృద్ధులకు, ప్రజలకు కంటిచూపు పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శివరాత్రి శ్రీనివాసరావు, తెలుగు యువత పర్చూరు నియోజక వర్గఅధ్యక్షులు ఫారుక్, మండల ప్రధాన కార్య దర్శి గొట్టిపాటి వెంకటరావు, పార్లమెంట్ కోశా ధికారి చిరంజీవి, కమ్మ శివ నాగేశ్వరరావు, రామకృష్ణ, మల్లి, రవి, కన్నెగంటి శీను, కిషోర్, జంపని సాంబశివరావు, ముప్పాల హరిబాబు, సెల్ సుభానీ, తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఈ ఎల్ సి పాస్టర్ పై దాడి



పొన్నూరు జూన్25( ప్రజా పాలన ప్రతినిధి) : పొన్నూరు పట్టణంలోని అంబేద్కర్ కాలనీ ఏ ఈఎల్ సి చర్చిలో ఆదివారం రెవరెండ్ పాస్టర్ వెంకటరత్నంపై దాడి జరిగింది. వివరాల్లోకి వెళితే 2020- 25 ఆంధ్ర లూథరన్ ఇవాంజెలికల్ చర్చ్ తూర్పు గుంటూరు అధ్యక్షుడు కనపర్తి ఆశీర్వాదం ఉత్తర్వుల మేరకు రెవరెండ్ పాస్టర్ ఎన్ .వెంకటరత్నం ను పొన్నూరు మండలం మాచవరం గ్రామం నుండి అంబేద్కర్ కాలనీకి బదిలీ ఉత్తర్వులు ఇచ్చారు. ఈ నేపథ్యంలో రెవరెండ్ పాస్టర్ వెంకటరత్నం ఆదివారం విధులు నిర్వర్తించేందుకు చర్చిలోకి వెళ్ళగా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న పాస్టర్ టైటాస్ దేవకుమార్ పాస్టర్ మిక్కిలి పాల్ ప్రసాద్ కొందరు అనుచరులతో కలిసి పాస్టర్ వెంకటరత్నం అతని భార్యపై ముక్కుమ్మడిగా దాడి చేసి బయటకు గెంటివేశారు. అనంతరం పాస్టర్ వెంకటరత్నం తన భార్యతో కలిసి ఏ ఈ ఎల్ సి అధ్యక్షుడు కనపర్తి ఆశీర్వాదానికి ఫిర్యాదు చేశారు. సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అధ్యక్షుడు ఆశీర్వాదం హామీ ఇచ్చారు. ఏఈ ఎల్ సి చర్చి అంతర్గత గొడవలు పెట్రేగిపోతున్న నేపథ్యంలో పొన్నూరు అర్బన్ పోలీసులు సమాచారం అందుకొని అంబేద్కర్ కాలనీలోని చర్చి వద్దకు వచ్చి పరిస్థితులను శాంతియుత పరిచారు. ఎటువంటి ఘర్షణలు జరగకుండా పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశారు. గతంలో కూడా పాత పొన్నూరు ఏ ఈ ఎల్ సి చర్చి పాస్టర్ల బదిలీ విషయమై పెద్ద ఎత్తున ఘర్షణలు జరిగి వారాలు తరబడి పోలీస్ పికెటింగ్ ఏర్పాటుచేసిన సంఘటనలు విధితమే.

## బస్సు యాత్రకు రండి,తరలిరండి, విజయవంతం చేయండి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూన్ 25 (ప్రజా పాలన ప్రతినిధి): నరసరావుపేట మండలం కాకాని నుండి ములకలూరు వరకు రేపు సాగబోయే బస్సు యాత్రను టీడీపీ నాయకులు,కార్యకర్తలు,వైసీపీ గూండాల బాధితులు అధిక సంఖ్యలో పాల్గొని బస్సు యాత్రను విజయవంతం చేయాలని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆదివారం డాక్టర్ అరవింద బాబు మాట్లాడుతూ భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో మహానాడు వేదికగా అధినేత చంద్రబాబు నాయుడు విడుదల చేసిన మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించడం ప్రతి కార్యకర్త,నాయకుని బాధ్యతన్నారు.వైసీపీ దుర్మార్గాలను,దుష్ట రాజకీయాలను,అవినీతి,అక్రమాలను ప్రజాక్షేత్రంలో ప్రజలకు తెలిపి వైసీపీని ప్రజా కోర్టులో దోషిగా నిరూపించాలన్నారు.టీడీపీ నిర్వహించబోయే ఈ బస్సు యాత్ర వైసీపీ అధికారానికి చరమగీతం పాడే అంతిమయాత్ర కావాలన్నారు.

## మాదిగల జన జాగృతి మహాసభను విజయవంతం చేయండి..

**జూలై 7న విజయవాడలో జరిగే మహాసభను జయప్రదం చేయండి.**
**ఎమ్మార్పీఎస్ నాయకులు కోటా సుబ్బు మాదిగ**



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూన్ 25 (ప్రజా పాలన ప్రతినిధి): మాదిగల జన జాగృతి మహాసభను విజయవంతం చేయండి కోట సుబ్బు మాదిగ ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ ఆదేశల మేరకు చిలకలూరిపేట నియోజకవర్గం బొప్పుడి గ్రామం లో ఎంఆర్పిఎస్ గ్రామ కన్వీనర్ నందిగం నాని మాదిగ అధ్యక్షతన జులై 7 న విజయవాడ గాంధీనగర్ జింఖానా గ్రౌండ్ లో జరగబోవు మహాసభ విజయవంతం చేయాలని కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పల్నాడు జిల్లా ఇంచార్జ్ కోట సుబ్బు మాదిగ పాల్గొని మాట్లాడుతూ ఈ గ్రామం నుండి అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అలాగే గత 28 సంవత్సరాలుగా ఎస్సి లలో ఏబిసిడి వర్గీకరణ చేయకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాదిగలను మోసం చేస్తూనే ఉన్నాయి మేము అధికారంలోకి వస్తే వంద రోజుల్లో వర్గీకరణ చేస్తామన్న బిజెపి పార్టీని భవిష్యత్తు కాలంలో భూస్థాపితం చేస్తామని అదే పంథా లో రాష్ట్ర ప్రభుత్వాలు కూడా షెడ్యూల్ కులాల రిజర్వేషన్ల వర్గీకరణ గురించి మాట్లాడకపోతే తగిన బుద్ధి చెబుతామని సుబ్బు మాదిగ మాట్లాడారు.ఎమ్మార్పీఎస్ నియోజకవర్గం ప్రచార కార్యదర్శి గోళ్లమూడి రాజశేఖర్ మాదిగ మాట్లాడుతు షెడ్యూల్ కులాల వర్గీకరణ కోసం నా ప్రాణాలు అర్పించటానికి కోసమైనా సిద్ధం గా ఉన్నాము అని ఈ కార్యక్రమంలో నందిగం బాబు, పత్తిపాటి పెద్దబాబు ,పత్తిపాటి బాజీ , పాలపర్తి సాగర్, నందిగం చిన్న , కొండపాటూరు రాజు, గూడూరి ప్రభాకర్ రావు, పారి కోటేశ్వరరావు, ప్రత్తిపాటి మరియాదాసు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి: ప్ర భుత్వవిప్ సామినేని ఉదయభాను



పెనుగంచిప్రోలు జూన్ 25 ప్రజా పాలన ప్రతినిధి:మం డల పరిధిలో సొసైటీ నందు శంకర కంటి ఆసుపత్రి పె దకాకాని గుంటూరు,కొమ్మినేని రవిశంకర్ కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్, జిల్లా అందత్వ నివారణ సంస్థ సం యుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆదివారం నాడు రాష్ట్ర ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉదయభాను ప్రారంభించారు.ఈ సంద ర్భంగా ఆయనమాట్లాడుతూ ఆర్థిక స్థోమత లేక వై ద్యం కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఇ లాంటి ఉచిత మెగా వైద్య శిబిరాలు ఎంతగానో ఉప యోగపడుతున్నాయని అన్నారు.కంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరూ ఇలాంటి ఉచిత మెగా వైద్య శి బిరాలను ఉపయోగించుకోవాలని, కంటి సమస్యతో బాధపడేవారికి అవసరమైతే ఆపరేషన్ చేయిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు,గ్రామ సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి, సీనియర్ నాయకులు వేల్పుల రవికుమా ర్.జడ్పిటిసి వూట్ల నాగమణి,కాకాని పద్మ,తదితర గ్రా మ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కనకదుర్గ బోనాల ఉత్సవంలో మాజీ ఎమ్మెల్యేతంగిరాల సౌమ్య



నందిగామ జోన్ 25 ప్రజా పాలన ప్రతినిధి పట్టణ పరిధిలోని16వ వార్డు జానకిరామయ్య కాలనీ దుర్గా నగర్లి నందు ఆదిపరాశక్తి శ్రీ దుర్గా దేవి బోనాల ఉత్స వంలో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొని తీ ర్థప్రసాదాలను స్వీకరించి వేద పండితుల ఆశీర్వచా నాలు పొందారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఎక్కడ పూజింపబడతారో, దేవతలు అ చ్చట కొలువై ఉంటారన్నారుసకాలంలో వర్షాలు పడి రైతన్నల పంటలు బాగా పండాలని, గిట్టుబాటు ధర రావాలని, వ్యాపార లావాదేవీలు సమృద్ధిగా జరగాల ని కోరుకున్నారు

## ఇంజనీర్ కమలాకర్ రెడ్డి భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలు ఎదగాలని శు భాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే గోపిరెడ్డి



పల్నాడు జిల్లా .నరసరావుపేట. జూన్ 25 ( ప్రజా పాలన ప్రతినిధి)గౌరవనీయులు ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సమక్షంలో మునిసిపల్ లైసెన్సుడ్ ఇంజనీర్స్ సంఘ అధ్యక్షులు కొమ్మసాని కమలాకర రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఎమ్మెల్యే కార్యాలయంలో మున్సిపల్ ఇంజనీర్ సంఘ అధ్యక్షులు కమలాకర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేకే కమలాకరరెడ్డి కి ఎమ్మెల్యే భవిష్యత్ లో మరెన్నో ఉన్నత శిఖరాలు ఎదగాలని శుభాకాంక్షలు తెలియజేసారు ..ఈ కార్యక్రమములో లింగంగుంట్ల సొసైటీ చైర్మన్ పోలకమ్మ వెంకటరెడ్డి ,మాజీ మునిసిపల్ ఫ్లోర్ లీడర్ ఎం రమణారెడ్డి ,రెడ్డి బాలుర హాస్టల్ సహాయ కార్యదర్శి పొలిమేర వెంకట రెడ్డి , ,హాలీవుడ్ రఘురామిరెడ్డి ,డి వేమారెడ్డి ,జి శ్రీనివాసా చారి ,బి వెంకట నారాయణ ,తియ్యగూర వీరారెడ్డి , శనివారపు వెంకటేశ్వర రెడ్డి ,బి శ్రీనివాస సింగ్ ,మరియు వైఎస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

## అన్నదానమే మనిషికి సంతృప్తిని కలిగిస్తుంది

**బిజెపి అసెంబ్లీ కన్వీనర్ రంగిశెట్టి రామకృష్ణ**




పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూన్ 25 ( ప్రజా పాలన ప్రతినిధి): అన్ని దానాల కన్నా అన్నదానమే గొప్పదని అన్నదానమే మనిషికి సంతృప్తినిస్తుందని నరసరావుపేట బిజెపి అసెంబ్లీ కన్వీనర్ రామిశెట్టి రామకృష్ణ అన్నారు . ఆదివారం సత్తెనపల్లి రోడ్డు లోని శ్రీరామ అన్నదాన సత్రం వద్ద బిజెపి పట్టణ మహిళామోర్చా అధ్యక్షురాలు శ్రీమతి అచ్యుత సత్యవాణి-పూర్ణచంద్రరావు దంపతులు అన్నదాన కార్యక్రమమును నిర్వహించటం జరిగింది.ఈ అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి అసెంబ్లీ కన్వీనర్ రంగిశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ అన్ని దానాలలోకి గొప్పది అయిన అన్నదానం ను ప్రతినిత్యం ఇక్కడ బచ్చు వెంకట సత్యనారాయణ కమిటీ నిర్వహించటం గొప్ప విషయం అని అన్నార్తులకు ఆకలి దప్పికలు తీర్చటమే కనీస మానవ ధర్మం అని ఏ దానం చేసిన మనిషికి సంతృప్తి ఉండదని అన్నదానమే మనిషికి సంతృప్తి కలిగించిద్దని అందుకే అన్నదానాన్ని వేయి గోవులు దానం చేసిన పుణ్యం తో పోలుస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కాకుమాను వెంకట కోటేశ్వరరావు ,బీజేపీ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కామినేని హనుమంతరావు, నాగసరపు శివ,మల్లి, మురారిశెట్టి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల సౌకర్యార్థం గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థా పన చేసిన ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను



పెనుగంచిప్రోలు జోన్ 25 ప్రజా పాలన ప్రతినిధి:తిరు పతమ్మ అమ్మవారి దర్శనానికి నిత్యం వేలాదిగా భక్తు లు వస్తున్న దృష్ట్యా గ్రామంలో ట్రాఫిక్ ఇబ్బందులు పె రిగాయి.దీనిని దృష్టిలో ఉంచుకొని సుబ్బాయి గూడెం వెళ్ళు దారి మైత్రి రోడ్డు నుండి అమ్మవారి కళ్యాణం జ రిగే స్థలం వరకు గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వవిప్ నియోజకవర్గ శాసనస భ సభ్యులు సామినేని ఉదయభాను శంకుస్థాపన కా ర్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగాఆయన మా ట్లాడుతూ పెనుగంచిప్రోలు మైత్రి రోడ్డుతో పాటు కరక ట్ట నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు.వెంటనే అధి కారులను అంచనాలు తయారు చేయమని తెలియ జేశారు.పెనుగంచిప్రోలు దేవస్థానానికి నిత్యం భక్తులు రద్ది ఎక్కువగా ఉండటంతో ట్రాఫిక్ ను నియంత్రిం చేం దుకే ఈ గ్రావెల్ రోడ్డు నిర్మాణం కి శంకుస్థాపన చేపట్ట డం జరిగిందని అన్నారు.త్వరితగతిన ఈ రోడ్డు నిర్మా ణం పూర్తి చేస్తాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి, సీనియర్ నా యకులు వేల్పుల రవికుమార్. మాజీ ఎంపీపీ గుడపా టి శ్రీనివాసరావు జడ్పిటిసి వూట్ల నాగమణి,,ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

**సోమవారం 26, జూన్ 2023**

## కార్పొరేట్ల కోసమే... 'బ్లూ ఎకానమీ పాలసీ'

సముద్ర తీర ప్రాంతాల్లో ఇప్పటికీ సరైన మౌలిక సదుపాయాలు లేవు. అనేక పోర్టులు, విమానాశ్రయాల్లో మౌలిక సదుపాయాల కొరత ఉందనే సత్యాన్ని దాచి 'బ్లూ ఎకానమీ' ద్వారా ఆర్థిక కార్యకలాపాలను అభివృద్ధి చేస్తామనడం అతిశయోక్తి అవుతుంది. లాభాల కోసం పని చేసే సంస్థలకు సముద్ర ప్రాంతాల్ని అప్పగించడం ద్వారా మత్స్యకారులు జీవనోపాధిని కోల్పోతారు. విపరీతమైన పర్యావరణ నష్టం వాటిల్లుతుంది. అభివృద్ధి ప్రధానాశయంగా పేర్కొంటున్న 'బ్లూ ఎకానమీ పాలసీ' అందమైన అబద్ధం. అత్యంత పేద వర్గాలైన మత్స్యకారుల జీవనోపాధి దెబ్బ తీయడంతో పాటు వారిని వారి నివాసాలకు దూరం చేసే కుట్ర. ఇప్పటికే 'సాగర మాల' పేరుతో చేపట్టిన ప్రాజెక్టుకు సంబంధించిన కార్యకలాపాలతో మత్స్యకారుల జీవన విధానంలో భారీ మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో సముద్రాన్నే నమ్ముకుని జీవిస్తున్న లక్షలాదిమంది మత్స్యకార కుటుంబాలను వారి జీవనోపాధికి దూరం చేసి, వారి ఆవాసాలను బడా కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకే కేంద్ర ప్రభుత్వం కొత్తగా 'బ్లూ ఎకానమీ పాలసీ'ని ముందుకు తెచ్చింది. సముద్ర జలాల పరిరక్షణ, పర్యావరణం, సముద్రాన్ని నమ్ముకుని జీవిస్తున్న ప్రజల రక్షణకు సంబంధించిన అంశాలేవీ లేకుండానే దేశంలోని సముద్ర తీరాన్ని, సముద్ర సంపదల్ని స్వదేశీ, విదేశీ కార్పొరేట్‌లకు అప్పగించేందుకు కేంద్రం పావులు కదుపుతోంది. కార్పొరేట్ల సేవే లక్ష్యంగా పని చేస్తోంది. ప్రపంచ వాణిజ్యంలో 80 శాతం సముద్రాల నుంచే జరుగుతుంది. ప్రపంచ జనాభాలో 40 శాతం మంది ప్రజలు తీర ప్రాంతాలకు సమీపంలోనే నివసిస్తున్నారు. భారతదేశం విస్తారమైన, వైవిధ్యమైన సముద్ర భూభాగాన్ని కలిగి ఉంది. అరేబియా సముద్రం, బంగాళా ఖాతం వెంబడి కీలకమైన వివిధ ఓడరేవు నగరాలున్నాయి. మొత్తం 8,118 కి.మీ పొడవైన తీరప్రాంతం ఉంది. ప్రతి ఏటా దాదాపు 4.412 మెట్రిక్ టన్నుల చేపలు సముద్రం నుంచి ఉత్పత్తి అవుతున్నాయనే అంచనాలున్నాయి. దాదాపు 4 కోట్ల మంది ప్రజలు సముద్ర చేపల వేటపై ఆధారపడి జీవిస్తున్నారు. ప్రతి ఏటా రూ.65 వేల కోట్ల మేర వ్యాపారం జరుగుతున్నట్టు లెక్కలు చెబుతున్నాయి. దేశంలోని ఎగుమతుల విషయానికి వస్తే మత్స్య సంపద వాటా గణనీయమైనది. వీటన్నిటిని గమనంలోకి తీసుకున్న కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఇంతటి ఆర్థిక పరిపుష్టి కలిగిన సముద్ర తీర ప్రాంతాన్ని, సముద్ర సంపదల్ని తన అనుంగు కార్పొరేట్లకు కట్టబెట్టడానికి కావలసిన ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగానే 'సాగర మాల' ప్రాజెక్ట్ రూపకల్పన జరిగింది. ఇది చాలదన్నట్టు తాజాగా 'బ్లూ ఎకానమీ పాలసీ'ని ముందుకు తెచ్చింది. ప్రపంచంలోనే అతి పెద్ద తీర ప్రాంత దేశమైన భారత్‌లో అందమైన బీచ్‌లు, తీర ప్రాంతాలకు రవాణా సౌకర్యాల మెరుగు, ఓడరేవుల ఆధునీకరణ, స్థిరమైన ఆర్థిక వ్యవస్థ నిర్మాణం, సముద్ర కాలుష్య నివారణ, సముద్ర వనరుల సక్రమ వినియోగం వంటి అందమైన, మోసపూరితమైన అంశాలను ముందు పెట్టి 'బ్లూ ఎకానమీ పాలసీ' దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి మద్దతుగా నిలుస్తుందని పేర్కొంటోంది. దేశంలోని తొమ్మిది తీర ప్రాంత రాష్ట్రాల్లోని 12 మేజర్ పోర్టులు, 200 చిన్న పోర్టులకు రవాణా సౌకర్యాల కల్పన ద్వారా వ్యాపారాన్ని పెంచాలనేది ఇందులో ప్రధానాంశం. షిప్పింగ్ పరిశ్రమ విస్తరణ ద్వారా కార్పొరేట్ శక్తులకు మరింత లాభం చేకూర్చాలని చూస్తోంది. ఆఫ్ షోర్ ఎనర్జీ ప్రొడక్షన్‌ను ప్రోత్సహించడం, ఇంధన అవసరాలను తీర్చడం అనే పేరుతో ఆయా విభాగాల్ని పూర్తిగా ప్రైవేటు శక్తులకు కట్టబెట్టాలని చూడడం మరో అంశంగా కనిపిస్తోంది. మెరైన్ బయో టెక్నాలజీ, మైనింగ్‌ల పేరుతో సముద్రం లోని ఇసుక, ఇతర ఖనిజ సంపదలపై కార్పొరేట్ శక్తులకు గుత్తాధిపత్యం కట్టబెట్టడం ఇంకో అంశం. అయితే ప్రభుత్వం మాత్రం ఈ పాలసీ మొత్తం అభివృద్ధి కోసమే అంటోంది. ఇందుకోసం ఆ పాలసీ ముసాయిదాలో చెబుతున్న అంశాలేవీ ఆచరణకు నిలుస్తాయనడానికి తగిన చర్యలు ఉండడం లేదు. సముద్ర తీర ప్రాంతాల్లో ఇప్పటికీ సరైన మౌలిక సదుపాయాలు లేవు. అనేక పోర్టులు, విమానాశ్రయాల్లో మౌలిక సదుపాయాల కొరత ఉందనే సత్యాన్ని దాచి 'బ్లూ ఎకానమీ' ద్వారా ఆర్థిక కార్యకలాపాలను అభివృద్ధి చేస్తామనడం అతిశయోక్తి అవుతుంది. లాభాల కోసం పని చేసే సంస్థలకు సముద్ర ప్రాంతాల్ని అప్పగించడం ద్వారా మత్స్యకారులు జీవనోపాధిని కోల్పోతారు. విపరీతమైన పర్యావరణ నష్టం వాటిల్లుతుంది. సముద్రంతో ఇప్పటికే ఓవర్ ఫిషింగ్ అనేది ఒక పెద్ద సవాలుగా ఉంది. సాంప్రదాయ మత్స్యకారుల పాలిట ఇది శాపంగా మారుతోంది. హై సీస్ లో అంతర్జాతీయ సంస్థలకు చేపలు పట్టుకునేందుకు అవకాశం కల్పించడంతో క్రమంగా ప్రపంచానికి ఫుడ్ బాస్కెట్‌గా పిలువబడే సముద్ర జలాల్లో చేపల నిల్వలు క్షీణించి సముద్ర పర్యావరణ వ్యవస్థకే పెనుముప్పుగా పరిణమిస్తున్నాయి. ఇది తీవ్రమైన ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. సముద్రాలు వ్యాపార కేంద్రాలుగా మారడంతో విపరీతమైన ఎగుమతులు, దిగుమతుల కారణంగా, సముద్రంపై ఇంధన రవాణా మూలంగా చమురు చిందటం, ప్లాస్టిక్ వ్యర్థాలు, పారిశ్రామిక వ్యర్థాలతో కాలుష్యం పెరుగుతుంది. ఇక డీప్ శాండ్ మైనింగ్ కారణంగా సముద్ర పర్యావరణ వ్యవస్థలకు హాని కలిగిస్తుంది. వాతావరణంలో విపరీతమైన మార్పులు పెరిగి తీరప్రాంతాల్లో తీవ్ర నష్టం జరుగుతుంది. మరో కీలకమైన అంశం విషయానికి వస్తే ఎంతో కాలంగా భారతదేశం, శ్రీలంకల మధ్య ఫిషింగ్ వివాదం నడుస్తూనే ఉంది. ఇరు దేశాల సముద్ర జలాల మధ్య సరిహద్దు స్పష్టంగా విభజించబడలేదు. ఇది రెండు దేశాల మత్స్యకారుల మధ్య గందరగోళానికి, సంఘర్షణకు దారితీస్తూనే ఉంది. దీనికి 'బ్లూ ఎకానమీ పాలసీ' పరిష్కారం చూపించలేదు. సస్టైనబిలిటీ సైన్స్ జర్నల్ తన సంపాదకీయంలో బ్లూ ఎకానమీపై కీలకమైన వ్యాఖ్య చేసింది. బ్లూ ఎకానమీకి సరైన నిర్వచనం లేదని పేర్కొంది. ఈ అసంబద్ధత కారణంగా ఈ పాలసీని రూపొందించి అమలు చేసే వారి అభిరుచులను బట్టి ఎంపిక చేసుకున్న లక్ష్యాలు తారుమారవుతాయని హెచ్చరించింది. మరో అంతర్జాతీయ పరిశోధన సంస్థ దీన్ని మత్స్యకారుల పాలిట విషాదకరమైన పాలసీగా పేర్కొంది. మత్స్యకారులు సముద్రాన్ని చాలా స్థిరమైన పద్ధతుల్లో ఉపయోగిస్తారని, అయితే బ్లూ ఎకానమీ పాలసీ ఇందుకు విరుద్ధమైనదని తెలిపింది. ఈ పాలసీ సముద్రాన్ని లాభదాయకమైన వనరుగానే పరిగణిస్తుందని పేర్కొంది. తీర ప్రాంత పర్యావరణ వ్యవస్థలు విధ్వంసం అవుతాయని వెల్లడించింది. ఈ నేపథ్యంలో ఏ దేశమైనా తన సముద్ర సంపదను కేవలం ఆర్థిక వనరుగానే చూడకూడదని గ్రహించాలి. సామాజిక, సాంస్కృతిక, పర్యావరణ కోణంలోనూ చూడాల్సి ఉంటుంది. కేవలం కార్పొరేట్ల కోసం వ్యాపార కాంక్షతో...లక్షలాది మంది మత్స్యకారుల కడుపు కొట్టేలా రూపొందించిన బ్లూ ఎకానమీ పాలసీని రద్దు చేయాలి. సముద్ర తీరప్రాంతాల్లో పర్యావరణానికి హాని కలుగకుండా స్థిరమైన అభివృద్ధి కోసం అన్ని రంగాల నిపుణులతో సంప్రదింపులు జరిపి సమగ్రాభివృద్ధికి కృషి చేయాలి.

# 'అప్రకటిత' ఎమర్జెన్సీపై ఐక్య పోరాటం

ఇలాంటి ముందస్తు చర్చలు, ఉమ్మడి అవగాహన ఆ క్రమాన్ని సులభతరం చేస్తాయి. అంతకు మించి లౌకిక ప్రజాస్వామ్య రక్షణ కోసం ఐక్యంగా పోరాడాలనే చైతన్యాన్ని పెంచుతాయి. అవకాశవాద శక్తులను, బిజెపికి అనుబంధ శక్తులుగా వ్యవహరిస్తున్న వారిని ప్రజల ముందు నిలబెడతాయి. ఒకే దేశం-ఒకే మతం-ఒకే పార్టీ-ఒకే మోడీ అనే ఏకపక్ష నిరంకుశత్వాన్ని ఓడించే కర్తవ్యానికి ప్రజలను సిద్ధం చేస్తాయి. ఈ ఐక్యతా కృషిని అపహాస్యం చేసే వారి కుటిల ప్రచారాలను బేఖాతరు చేస్తూ ఈ కర్తవ్యాన్ని జయప్రదం చేసేట్టయితే అది దేశ చరిత్రలో మరో చారిత్రక మలుపుగా నిలిచిపోతుంది.పాట్నాలో జయప్రదంగా ముగిసిన 17 ప్రతిపక్షాల శిఖరాగ్ర



సమావేశం దేశ రాజకీయాలలో అందులోనూ లోక్‌సభ ఎన్నికల ముంగిట్లో కీలక ఘటన అని చెప్పొచ్చు. దీని కొనసాగింపుగా సిమ్లాలో తదుపరి సమావేశం జరపాలని హాజరైన నేతలు నిర్ణయించారు. అంటే ఈ ప్రక్రియను కొనసాగించాలని కూడా వారు ఏకాభిప్రాయానికి వచ్చారు. 450 నియోజక వర్గాలలో బిజెపికి వ్యతిరేకంగా ఒకే అభ్యర్థిని ప్రతిపక్షాల తరపున నిలబెట్టాలని భావిస్తున్నట్టు సమావేశానికి ముందు వార్తలు వచ్చాయి. వివిధ రాష్ట్రాలలో పోటీలు ఎలా వుంటాయనే అంశాన్ని వచ్చే సమావేశంలో చర్చించాలని కూడా అంగీకారానికి వచ్చాయి. బిజెపి తర్వాత పెద్ద పార్టీగా వున్న కాంగ్రెస్ నుంచి రాష్ట్రాలను పాలించే ప్రాంతీయ పార్టీల వరకూ ఈ సమావేశానికి హాజరైనాయి. ముగ్గురు ముఖ్యమంత్రులు స్వయంగా పాల్గొనగా కాంగ్రెస్, సిపిఎం అగ్రనేతలు హాజరవడంతో దేశంలో దాదాపు గణనీయమైన భూభాగానికి, రాజకీయ బలానికి ప్రాతినిధ్యం లభించినట్లయింది. అలా అని హడావుడి గా ఏదో ఒక ప్రకటన చేసి ప్రచారంలో పెట్టడం గాక హాజరైన పార్టీలు తమ తమ అభిప్రాయాలు సూటిగా చెప్పడం ఆచరణయోగ్యం కాని అభిప్రాయాలను ముందే తోసిపుచ్చడం మంచి విషయమే. ఉదాహరణకు కాంగ్రెస్ పెద్దన్న పాత్ర వహించాలనే కొందరి మాట, లేదంటే ఎక్కడ ఎవరు బలంగా వుంటే వారి మాట అందరూ వినాలనే వాదన ఇక్కడ రాలేదు. బిజెపి కాంగ్రెస్‌లను ఒకే గాట కట్టే ధోరణి కూడా కనిపించలేదు. అదే సమయంలో కాంగ్రెస్ పట్ల తమకున్న అభ్యంతరాలనూ మిగిలిన పార్టీలు దాచిపెట్టుకోలేదు. ఏది ఏమైనా మతతత్వ రాజకీయాలు, రాష్ట్రాలపై దాడి, జాతీయ రాజ్యాంగ సంస్థల దుర్వినియోగంతో విపక్షాలపై దాడి, భావ ప్రకటనా స్వేచ్ఛ పరిరక్షణ వంటి అంశాలు కీలకమనే అవగాహన అక్కడ ద్యోతకమవడం హర్షణీయం.

**బీహార్ ఉద్యమం-ఎమర్జెన్సీ**

ఇప్పటి సమావేశాన్ని కాసేపు పక్కనపెట్టి గత చరిత్ర లోకి తొంగిచూస్తే బీహార్ రాజధాని పాట్నా లేదా పాతకాలపు పాటలీపుత్ర ఎమర్జెన్సీ వ్యతిరేక పోరాటాన్ని గుర్తు చేస్తుంది. యాభై ఏళ్ల కిందట జయప్రకాశ్ నారాయణ్ నాయకత్వంలో ఇక్కడే ప్రతిపక్షాల ఐక్య పోరాటం మొదలవడం, అది విస్తరించిన కొద్దీ ప్రతిస్పందనగా ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ విధించడం ప్రజాస్వామ్య చరిత్రలో ఒక పీడకల. పౌరహక్కులు కాలరాచి, ప్రభుత్వాలను కూలదోసి పత్రికలపై సెన్సార్‌షిప్ విధించి ప్రతిపక్ష నాయకులను ఖైదు చేసిన ఆ రోజులు ఎన్నటికీ మర్చిపోకూడనివి. అందుకు వ్యతిరేకంగా జయప్రకాశ్ నాయకత్వంలోనే ప్రతిపక్షాలు ఏకమై జనతా పార్టీగా ఏర్పడ్డాయి. అయితే అందులో చోటు సంపాదించిన నాటి జనసంఘం మతతత్వ పోకడలు జనతా ప్రభుత్వ విచ్ఛిన్నానికి దారితీశాయి. ఆ జనసంఘమే బిజెపిగా అవతరించి సర్వ ప్రతిపక్షాల ఐక్యత మంత్రంతో పెరుగుతూ 1990లో వచ్చిన వి.పి.సింగ్ నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వాన్ని కూలదోసింది. అప్పుడు కూడా అద్వానీ రథయాత్రను బీహార్ లోనే అడ్డుకోవడం యాదృచ్ఛికం కాదు. ఈ క్రమం 1992 అయోధ్య బాబ్రీ విధ్వంసం వరకూ నడిచి దేశ రాజకీయాలలో మతతత్వం పరాకాష్టకు చేర్చింది. 1996లో ఏర్పడిన యునైటెడ్ ఫ్రంట్ కూటమిని కూడా బిజెపి, కాంగ్రెస్ కూలదోశాయి. 1996 నుంచి 2004 వరకూ వాజ్‌పేయి ప్రభుత్వం పాలన సాగడానికి టిడిపి, జెడియు వంటి పార్టీల ఫిరాయింపు కారణమైంది. 2004లో వామపక్షాల మద్దతుతో యుపిఎ1 ఏర్పడినా అమెరికా అణు ఒప్పందానికి వ్యతిరేకంగా అవి వ్యతిరేకించాక ఫిరాయింపుల సహాయంతో 2013 దాకా పాలన సాగించింది. కాని 1991లో మొదలైన సరళీకరణ విధానాలు ఒకవైపు, బిజెపి రగిలించిన మత రాజకీయాలు మరోవైపు దేశ రాజకీయ దృశ్యాన్ని కకావికలు చేశాయి. 2014 నుంచి పాలన లోకి వచ్చిన మోడీ ప్రభుత్వం దీన్ని పరాకాష్టకు చేర్చింది. ఆయన పాలనలో మతతత్వం నిరంకుశత్వం కలయికలో ఈ ప్రభుత్వ పాలన అప్రకటిత ఎమర్జెన్సీగా పేరు తెచ్చుకుంది. అప్పటికంటే దారుణంగా పత్రికల పీకనొక్కడం, స్వేచ్ఛను హరించడం మత శక్తుల విజృంభణ, అమెరికాకు దాసోహమనడం, యుద్ధోన్మాదాన్ని రెచ్చగొట్టడం... ఒకటేమిటి ఫాసిస్టు తరహా పోకడలతో సంఘ పరివార్ అనబడే ఆర్ఎస్ఎస్ కూటమి రెచ్చిపోతున్నది. సుప్రీంకోర్టుతో సహా దేశంలోని అన్ని రాజ్యాంగ వ్యవస్థలూ ఒత్తిడికి లోనవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వాలను నామకార్థంగా మార్చి మోడీ ప్రధాని కార్యాలయమే ఏకైక శాసన కేంద్రంగా మారింది. ఈ పరిస్థితుల కారణంగానే లౌకిక ప్రతిపక్షాలు మళ్లీ ఒక తాటి మీదకు రావలసిన అగత్యమేర్పడింది. మొత్తానికి పాట్నా మరోసారి ప్రతిపక్ష ఐక్యతకు కేంద్రమైంది. విశేషమేమంటే ఈ యాభై ఏళ్లలోనూ భాగస్వాములుగా తప్ప నేరుగా కాంగ్రెస్, బిజెపిలు ఇక్కడ దాదాపు అధికారంలోకి రాలేకపోయాయి.

**వివిధ పార్టీల సంకేతాలు**

బిజెపిని ఓడించడమే ఏకైక లక్ష్యంగా వుండాలని సమావేశానికి హాజరైన సీతారాం ఏచూరి పిలుపునిచ్చారు. వివిధ రాష్ట్రాలలో పరిస్థితులను బట్టి చర్చలు జరగాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ అన్నారు. ఢిల్లీ ఆర్డినెన్సును కాంగ్రెస్ వ్యతిరేకిస్తేనే దాంతో తాము ప్రతిపక్ష వేదికలో వుంటామని ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ స్పష్టం చేశారు. ఈ విధంగా షరతులు పెట్టడం సరికాదనే అభిప్రాయం కాంగ్రెస్ వ్యక్తం చేసింది. బెంగాల్‌లో కాంగ్రెస్ సిపిఎంతో కలవకుండా వుంటేనే తాము పాలుపంచుకుంటామని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ షరతు పెట్టారు. అయితే మళ్లీ బిజెపి గెలిస్తే ఎన్నికలు జరిగే అవకాశం కూడా వుండదని ఆమె అన్నారు. తాము బిజెపి వ్యతిరేకం తప్ప కాంగ్రెస్ వ్యతిరేకులుగా పరిగణించరాదని సమాజ్‌వాది పార్టీ నేత అఖిలేష్ యాదవ్ వెల్లడించారు. బిజెపితో ఒకసారి కూడా కలవని ఆర్‌జెడి వ్యవస్థాపక నేత లాలూ ప్రసాద్ యాదవ్ ఈ సమావేశంలో ఒక ఆకర్షణ అయితే వారితో కలసి చేతులు కాల్చుకున్న నితీష్ కుమార్ అతిథేయ పాత్ర పోషించారు. సిపిఐ డి.రాజా కూడా అదే సందేశమిచ్చారు. శివసేన నాయకులూ దేశం ముందున్న ప్రమాదాన్ని గుర్తుచేశారు. ఈ విధంగా భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనా బిజెపి నిరంకుశత్వాన్ని ఓడించాల్సిన అవసరాన్ని అందరూ గుర్తించడం పెద్ద మలుపు. సిమ్లా సమావేశంలో ఇది మరింత ముందుకు సాగి మరింత స్పష్టమైన కార్యాచరణకు దారితీస్తుందని ఆశించవచ్చు. గతంలో బిజెపితో చేతులు కలిపి ఈ పరిస్థితికి దోహదం చేసిన కొన్ని పార్టీలూ ఇప్పుడు ఇందులో పాల్గొనగా టిడిపి, బిజెడి వంటి పార్టీలు ఇప్పటికీ కళ్లు తెరవని స్థితి. ఇక ఎ.పి ని పాలించే వైసిపి బిజెపి కేంద్ర ప్రభుత్వానికి విధేయ పక్షంగా వత్తాసునిస్తుంటే తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్, బిజెపిలకు ప్రత్యామ్నాయ విధానాలు కీలకమంటున్నారు గనక బిఎస్‌పితో సహా వీరందరికీ ఆహ్వానాలు పంపలేదు. గతంలో బెంగాల్ బీహార్, యు.పి లతో పాటు ప్రతిపక్ష కూటమికి ఒక ముఖ్య కూడలిగా ఉమ్మడి ఎ.పి వుండిన పరిస్థితి ఇప్పుడు లేదు. బిజెపిపై తీవ్రంగా విమర్శలు కార్యక్రమాలు చేసిన బిఆర్ఎస్ భవిష్యత్ వ్యూహమేమిటో అస్పష్టం. ఈ ఐక్యవేదికలు, కూటములతో ప్రయోజనం లేదని కెటిఆర్ ప్రకటించారు.

**బిజెపి అక్కసు**

ఇక బిజెపి సమావేశాన్ని జీర్ణం చేసుకోలేకపోవడమే గాక వేయి రకాల దాడిచేసింది. పాట్నా గోడలను వ్యతిరేక పోస్టర్లతో కార్టూన్లతో నింపేసింది. మిమ్మల్ను అరెస్టు చేసిన కాంగ్రెస్‌తో కలుస్తారా అని పక్కదోవ పట్టించే ప్రయత్నం చేసింది. ప్రతిపక్షాలతో సమావేశానికి హాజరవడం ద్వారా కాంగ్రెస్ తను గెలవలేనని ఒప్పుకుందని అతి తెలివితో వాదించింది. ప్రజాస్వామ్యంలో పొత్తులు, సర్దుబాట్లు అపరాధమో అవమానమో కాదు. కాకుంటే భావసారూప్యత, ప్రజాస్వామ్య ప్రయోజనాలు ఉమ్మడి ప్రమాదంపై అవగాహన వుండాలి. ఆ మాటకొస్తే మోడీ ప్రభుత్వం కూడా పొత్తులు లేకుండా పోటీ చేసి ఏర్పడిందా? వంటరిగా మెజార్టీ వుండొచ్చు గాని ఎన్నికల్లో కలిసే పోరాడింది కదా. గుజరాత్, యు.పి వంటి వాటిని మినహాయిస్తే మరెక్కడా బిజెపి కేవలం తన బలంతోనే గెలిచింది లేదు. ఫిరాయింపులు, మిశ్రమ కూటములతోనే పాలిస్తున్నది. పరోక్షంగానూ ఒత్తిళ్లతో ప్రలోభాలతో బెదిరింపులతో కొన్ని పార్టీలను లోబర్చుకున్నది. ఈ అక్రమ పొత్తులకన్నా సూటిగా రాజకీయంగా అవగాహనకు రావడం రాజ్యాంగ బద్ధం.

**రేపటి పోరాటానికి సిద్ధంగా..**

రెండు కారణాల వల్ల ఈ సమావేశాలు లౌకిక పక్షాల అవగాహన త్వరితంగా పూర్తి కావలసి వుంది. లోక్‌సభకు ఎన్నికలు ముందుగా రావచ్చని బిజెపి కావాలనే సంకేతాలిస్తున్నది. నిజంగా వచ్చేట్టయితే సిద్ధం కావలసి వుంటుంది. ఎన్నికలు ఎప్పుడు జరిగినా ముందే అవగాహన వుందన్న సంకేతాలు స్పష్టం చేస్తేనే ఫలితాల తర్వాత కలసి వ్యవహరించే చట్టబద్ధ అనుకూలత వుంటుంది. ఎందుకంటే పూర్తి మెజార్టీ గల పార్టీ లేదా ఎన్నికలు ముందు ఏర్పడిన కూటమికి మొదటి అవకాశం, ఎన్నికల తర్వాత ఏర్పడినా పూర్తి మెజార్టీ గల కూటమి ఈ క్రమంలో అవకాశం ఇవ్వాలని గతంలో కొన్ని స్థూలమైన సూచనలు వచ్చాయి. సిపిఎం ఎప్పుడూ చెబుతున్నట్టు భిన్నమైన పరిస్థితులు, రాజకీయ శక్తులు వున్న ఈ దేశంలో ఎన్నికల ముందే సంపూర్ణమైన అవగాహనకు రావడం, కాబోయే ప్రధాని ఎవరో నిర్ణయించుకోవడం జరగని పని. గతంలో జరగలేదు కూడా. అది ఎన్నికల అనంతర (పోస్ట్ పోల్) ప్రక్రియగానే వుంటుంది. అయితే ఇలాంటి ముందస్తు చర్చలు, ఉమ్మడి అవగాహన ఆ క్రమాన్ని సులభతరం చేస్తాయి. అంతకు మించి లౌకిక ప్రజాస్వామ్య రక్షణ కోసం ఐక్యంగా పోరాడాలనే చైతన్యాన్ని పెంచుతాయి. అవకాశవాద శక్తులను, బిజెపికి అనుబంధ శక్తులుగా వ్యవహరిస్తున్న వారిని ప్రజల ముందు నిలబెడతాయి. ఒకే దేశం-ఒకే మతం-ఒకే పార్టీ-ఒకే మోడీ అనే ఏకపక్ష నిరంకుశత్వాన్ని ఓడించే కర్తవ్యానికి ప్రజలను సిద్ధం చేస్తాయి. ఈ ఐక్యతా కృషిని అపహాస్యం చేసే వారి కుటిల ప్రచారాలను బేఖాతరు చేస్తూ ఈ కర్తవ్యాన్ని జయప్రదం చేసేట్టయితే అది దేశ చరిత్రలో మరో చారిత్రక మలుపుగా నిలిచిపోతుంది.

## కూలిపోవాల్సిందే..!

ప్రశ్నించే గొంతుక
నరాన్ని తెంచుతారెందుకు?
ఎదిరించే పిడికిలి
ఎముకను విరుస్తారెందుకు ?
నిలదీసే గుండె
ధైర్యాన్ని తొక్కుతారెందుకు?
నిప్పులు కక్కే కళ్ళు
పొడుస్తారెందుకు?
ఓటు వేసిన వేలును
నిర్దాక్షిణ్యంగా నరుకుతారెందుకు?
చలి చీమల కథ వినలేదా?
గడ్డి పరకల బలం చూడలేదా?
గత చరిత్ర పుటలు
ఇంకా చెదలు పట్టనే లేదు
ప్రతి పుటను పరిశీలిస్తే
ప్రజాస్వామ్యపు పునాదులు
చెక్కుచెదరనే లేదు
పునాదులు కదిలితే
ఎవరి పీఠాలైనా కూలిపోవాల్సిందే!

**- కయ్యూరు బాలసుబ్రమణ్యం**



## సినీ సంగీతానికి రెండు కళ్ళు ఘంటసాల, ఎస్పీ బాలసుబ్రమణ్యం

### ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి




పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూన్ 25 (ప్రజా పాలన ప్రతినిధి): సినీ సంగీతానికి రెండు కళ్ళు ఘంటసాల ఎస్పీ బాలసుబ్రమణ్యం అని నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు ఆదివారం ప్రకాష నగర్ లోని టౌన్ హాల్ లో ఘంటసాల,బాలు ఆరాధనోత్సవము కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ,డిఎస్పీ కె.వి. మహేష్ ,పోన్నపాటి ఈశ్వర్ రెడ్డి , ఉడా చైర్మన్ మిట్టపల్లి రమేష్ ,కపిలవాయి విజెయ్ కుమార్ . ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పోలార్లంక రవి మాస్టర్ నరసరావుపేట సంగీత కళాకారుల సేవాసమితి నిర్వహించిన అలనాటి సినీ సంగీత సౌరభాలు కార్యక్రమానికి రావడం సంతోషంకరంగా ఉందని అన్నారు. నరసరావుపేట కళాకారులకు పుట్టినిల్లు అని అన్నారు. ప్రతినెల టైం తప్పకుండా నరసరావుపేట సంగీత కళాకారుల సమితి కార్యక్రమం నిర్వహించడం ఆనందకరమని అన్నారు. ఆదివారం రోజు న ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం వలన ఎంతో మంది ప్రజలు కొంత టైం ఆనందంగా గడుపుతారని అన్నారు. ఈ సందర్భంగా నరసరావుపేట డిఎస్పి కే.వీ. మహేష్ మాట్లాడుతూ నరసరావుపేట సంగీత కళాకారుల సేవా సమితి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించటం మంచి కార్యక్రమాన్ని అన్నారు. నరసరావుపేట డిఎస్పీగా వచ్చిన తర్వాత మొట్టమొదటి కార్యక్రమం అని అన్నారు. ఈ సంగీత కార్యక్రమం అని ఇలాంటి కార్యక్రమాలు అంటే ఎంతో ఇష్టమని అన్నారు. సంగీతం అంటే నాకు మంచి ఇష్టమని అన్నారు .సీనియర్ కళాకారుడు ఎమ్. ఎస్. బాబుకు కళా సమితి తరపున సన్మానం చేయడమంటే అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమం అనంతరం ప్రముఖ లలిత సంగీత గురువర్యులు కీబోర్డ్ ప్లేయర్ సీనియర్ కళాకారుడు ఎం.ఎస్ బాబుకు ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్వామి మాస్టారు,దుర్గ స్టూడియో బాబు ,సుశీల్ ,మరియు ప్రముఖ గాయని గాయకులు,వైఎస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

## మోడీ 9 ఏళ్ల పాలన పై కరపత్రం అందిస్తున్న కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య



చందర్లపాడు జూన్ 25 ప్రజాపాలన ప్రతినిధి:మండల పరిధిలోని తొర్లపాడు గ్రామంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 9 ఏళ్ల పాలనపై భారతీయ జనతా పార్టీ నియో జకవర్గ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్యపోరుగండి నరసింహారావు ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి కరపత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పోరుగండి నరసింహారావు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు మరి యు పిల్లల భవిష్యత్తు అంధకారంలో పడిందని రాజ ధాని విషయంలో రైతులు తీవ్రంగా నష్టపోయారని రా బోయే రోజుల్లో నరేంద్ర మోడీ ప్రభుత్వానికి నాంది ప లకాలని ఈ రాష్ట్ర భవిష్యత్తు మెరుగుపడుతుందని తెలియపరచడమైనది ఈ కార్యక్రమంలో కన్వీనర్ తొ ర్లికొండ సీతారామయ్య మండల అధ్యక్షుడు గుత్తా బాలకృష్ణ రావూరి రమేష్ , రేలా లక్ష్మణ్ , కొనకంచి సై దారావు గ్రామ బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొ న్నారు.

## నేషనల్ హ్యూమరైట్స్ కౌన్సిల్ జాతీయ సమావేశం




విజయవాడ ప్రజా పాలన న్యూస్. నేషనల్ హ్యూమరైట్స్ కౌన్సిల్ జాతీయ సమావేశం విజయవాడలోని మాకినేని ఆడిటోరియంలో రంగా నిర్వహించారు. నేషనల్ చైర్మన్ డాక్టర్ సంపత్ కుమార్ గారు అధ్యక్షతన దేశంలోని వివిధ రాష్ట్రాలైన గోవా కర్ణాటక తమిళనాడు ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ పాండిచ్చేరి కేరళ వివిధ రాష్ట్రాల నుంచి రాష్ట్ర చైర్మన్లు ఈ సమావేశానికి విచ్చేయడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యంగా ఎన్ చ్ ఆర్ సి వివిధ రాష్ట్రాల యొక్క కార్యక్రమాలను మరియు అవినీతి అంతం చేయడానికి సమాజంలో నేషనల్ హ్యూమ్రైడ్స్ సభ్యులందరూ కృషి చేయాలని చైర్మన్ సభ్యులందరికీ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చైర్మన్గా కొనసాగిన వివి రామకృష్ణారెడ్డి స్థానంలో నూతనంగా ఎన్నుకోబడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రెసిడెంట్ లక్ష్మీకాంత ఈ సమావేశంలో ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి తిరుపతి జిల్లా ఎన్ హెచ్ ఆర్ సి సభ్యులందరూ పాల్గొన్నారు. రాష్ట్ర ప్రెసిడెంట్ లక్ష్మీకాంత్ మాట్లాడుతూ అన్యాయాలను నా వంతు సంపూర్తిగా సమాజానికి సేవ చేస్తానని తెలియజేశారు.

# స్వర్ణ చరిత్రను లిఖిస్తున్న లలితా జ్యువెల్లరి!

**నెల్లూరులో 50వ షోరూం మైలురాయిని తాకుతున్న 'కిరణ్ సామ్రాజ్యం'**

**ఒకేరోజు నెల్లూరు, సూళ్లూరుపేట, గూడూరులో మూడు షోరూంల ప్రారంభం!**

**తయారీ ధరకే బంగారం, వజ్రాభరణాలు**



ఈ ప్రయాణం ఎంతో మహత్తరమైనది. 15 ఏళ్లలో పట్టుదలతో మొదలైన నా బంగారు బాట.. ఎన్నెన్నో అనుభవాలను, పాఠాలను నేర్పుతూ ఈ రోజు 50 వ షోరూం అనే గొప్ప మైలురాయికి చేర్చింది! ఈ ప్రయాణంలో అడుగడుగునా నన్ను ప్రోత్సహిస్తూ ఈ స్థాయికి చేర్చిన నా విలువైన కస్టమర్లకు మనసారా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నా!

– డాక్టర్ ఎం.కిరణ్ కుమార్

నెల్లూరు, ప్రజాపాలన ప్రతినిధి: 39 సంవత్సరాలకు పైగా సేవలందిస్తూ దక్షిణ భారతదేశంలో అగ్రగామిగా గుర్తింపు తెచ్చుకున్న లలితా జ్యువెల్లరి ఇప్పుడు ఎంతో ప్రతిష్టాత్మకమైన 50వ షోరూంను నెల్లూరులో ప్రారంభిస్తోంది. అంతేకాకుండా ఒకేరోజు నెల్లూరు, సూళ్లూరుపేట, గూడూరులలో ఒకేసారి మూడు షోరూంలను ఈనెల 24న ప్రారంభిస్తుండటం విశేషం.ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో పలు ప్రాంతాల్లో విశేష ఆధరణను పొందింది లలితా జ్యువెల్లరి. అన్ని ప్రాంతాల వారికి తక్కువ తరుగు, తక్కువ ధరలో నగలు ఇవ్వాలనే ఉద్దేశంతో, వినియోగదారుల ఆశీస్సులతో ముందుకెల్తోంది. 'వైజాగ్, విజయవాడ, తిరుపతి, రాజమహేంద్రవరం, భీమవరం, కాకినాడ, చిత్తూరు, గుంటూరు, శ్రీకాకుళం, గోపాలపట్నం, గాజువాక, విజయనగరం, అనకాపల్లి, అనంతపురం, ఒంగోలు, నరసారావుపేట, నిజామాబాద్, హైదరాబాద్లోని కూకట్పల్లి, సోమాజిగూడ, దిల్సుఖ్నగర్, చందానగర్ షోరూంలకు ప్రజల నుంచి దక్కిన విశేష ఆధరణ అమోఘమైనది. అందువల్లే ఇప్పుడు గూడూరు, సూళ్లూరుపేటతో పాటు నేను పెరిగిన నెల్లూరులో 50వ షోరూంను ప్రారంభిస్తుండటం ఎంతో ఆనందంగా ఉంది. నెల్లూరు షోరూంను నా కుమార్తెలు భక్తి కిరణ్, భవ్య కిరణ్ చే ప్రారంభించుకుంటున్నా. మీ ఆశీస్సులు ఎప్పటికి నాపై ఇలాగే ఉండాలని కోరుకుంటూ ఆహ్వానం పలుకుతున్నా'' అని చెబుతున్నారు. చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్. ఎం.కిరణ్ కుమార్.

# తాగునీటి కష్టాలు తీర్చిన "నల్లపాటి సుజల రధం"

**ఇల్లు నిర్మించి 20 ఏళ్లు అవుతున్నా ఎస్ఆర్ కె టి కాలనీకి మంచినీటి సమస్య ప్రభుత్వం తీర్చలేదు**

**మంచినీరు ఇస్తామన్నా మున్సిపల్ కమిషనర్ పర్మిషన్ ఇవ్వలేదు**

**శివారు కాలనీలో మంచినీటి సమస్య రోడ్లు, సైడు కాలంలో నిర్మించడంలో ప్రభుత్వం విఫలమైంది**

**నల్లపాటి రామచంద్ర ప్రసాద్ రాము. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి**








పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూన్ 25. (ప్రజా పాలన ప్రతినిధి.) :నరసరావుపేట పట్టణంలోని ఎస్.ఆర్.కె.టి కాలనీలో ప్రజలను దీర్ఘకాలికంగా వేధిస్తున్న మంచినీటి సమస్యకు పరిష్కారం చూపుతూ.. చంద్ర ప్రమీల నల్లపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం "నల్లపాటి సుజల రథం" వాటర్ ట్యాంకర్లను ఫౌండేషన్ సహ వ్యవస్థాపకులు నల్లపాటి రామచంద్రప్రసాద్ (రాము) ప్రారంభించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడు తూ.. నరసరావుపేట పట్టణ ముఖద్వారానికి అతి సమీపంలో ఉన్న ఎస్.ఆర్.కె.టి కాలనీలో ప్రజలు ఏళ్ల తరబడి మంచినీటి సమస్యను ఎదుర్కొంటున్నారన్నారు. పాలకులకు, అధికారులకు ఎన్నిసార్లు స్థానికులు అర్జీలు పెట్టుకున్నా ఫలితం లేకపోయిందని, ఏదో తూతూ మంత్రంగా పది రోజులకో వాటర్ ట్యాంకర్ పంపి చేతులు దులుపుకుంటున్నారని మండిపడ్డారు. మంచినీటి సమస్యను స్థానిక ప్రజలు తన దృష్టికి తీసుకురావడంతో తక్షణమే స్పందించి "నల్లపాటి సుజల రథం" అనే రెండు వాటర్ ట్యాంకర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీటి ద్వారా ప్రతిరోజూ ఎస్.ఆర్.కె.టి కాలనీలో ప్రజలకు స్వచ్ఛమైన మంచినీరు పంపిణీ చేయడం జరుగుతుందని వెల్లడించారు. అనంతరం కాలనీలో పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 2001 2002లో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఈ కాలనీ నిర్మించారని అప్పటి నుండి ఇప్పటివరకు కాలనీలో మంచినీటి సమస్య ఏ నాయకుడు తీర్చలేదని అన్నారు. పది రోజులకు ఒకసారి మున్సిపాలిటీ నుంచి మంచి నీటి ట్యాంకర్లు వస్తాయని ఆ నీటిని పట్టుకున్న వాళ్ళు 10 రూపాయలు 30 రూపాయలు డబ్బులు ఇచ్చి కొనుగోలు చేస్తున్నారని అన్నారు . మంచినీటి కోసం కూడా నిరుపేదల దగ్గర డబ్బులు వసూలు చేయడం దారుణమని అన్నారు. కాలనీలో తెలుగుదేశం పార్టీకి చెందిన 70 మందికి సంక్షేమ పథకాలు అందనీయకుండా చేశారని అన్నారు కొంతమంది నాయకులు కులమతాలకు పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించావని చెప్పుకుంటున్నారని అన్నారు. ట్యాంకర్లు వేము పెడతాం మంచినీళ్లు మీరు ఇవ్వండి అనే మున్సిపల్ కమిషనర్ను అడిగితే మీరు తెలుగుదేశం పార్టీకి చెందినవారు మంచినీళ్లు ఇవ్వమని చెబుతున్నారని పేదవాడికి మంచినీరు ఇవ్వటానికి కూడా రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. మున్సిపల్ అధికారులు గానీ మండల అధికారులు గానీ వెంటనే మంచిని సౌకర్యం ఏర్పాటు చేయాలని లేకుంటే ఎస్ ఆర్ కె టి కాలనీ దగ్గర నుండి నడుచుకుంటూ కలెక్టర్ ఆఫీస్ కి వెళ్లి కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని రాము అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ శ్రేణులు, నల్లపాటి రాము అభిమానులు, శ్రేయోభిలాషులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భూస్వాములకు ఒక న్యాయం.. పేదవారికి ఒక న్యాయమా?

### కర్నాకుల ఆంజనేయులు




గోకవరం ప్రజా పాలన జూన్ 26: సుందరమ్మ ట్రస్టు భూముల వేలం పాటల్లో దేవాదాయ ధర్మదాయ శాఖ అధికారుల నిర్ణయాలు నిరుపేదలకు వ్యతిరేకంగా ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్ణాకుల వీరాంజనేయులు ఆరోపించారు. ఆదివారం నాడు రంప ఎర్రంపాలెంలో నిరుపేదలతో సమావేశమైన మాట్లాడుతూ గత ఆరు దశాబ్దాల నుండి లేనటువంటి రూల్స్ ని నేడు నిరుపేదలు పోరాడి, బహిరంగ వేలం పాట పెట్టించే పరిస్థితి రావడంతో నూతనంగా అనేక రకాల షరతులను తీసుకొచ్చి బహిరంగ వేలం పాటలు పేదలు నిలబడి తట్టుకునే పరిస్థితి లేకుండా చేస్తున్నారని ఆయన విమర్శించారు. గత భూస్వాములు ఎకరాకు వెయ్యి రూపాయలు చొప్పున చెల్లించి అక్రమంగా అనుభవించిన స్పందించని అధికారులు నేడు వేలంలో పాడుకోవడానికి ఎకరాకు పదివేల చొప్పున ధరావత్ ఖరారు చేయడం, అలాగే పాట జరిగిన వెంటనే ఒక సంవత్సరం శిస్తూ తక్షణం చెల్లించాలని షరతు విధించడం, చూస్తుంటే ఇది భూస్వాములకు అనుకూలమైన బహిరంగ వేలంపాటగానే కనబడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వాస్తవానికి దారిద్రరేఖకు దిగువన ఉన్న ఎస్సీ, బీసీలు లక్షల్లో డబ్బులు సమకూర్చుకోలేరని ఇలాంటి షరతులు ముందుకు తీసుకువచ్చి మరోసారి భూమికి నిరుపేదలను పరోక్షంగా దూరం చేసే ప్రయత్న చేస్తున్నారని ఆయన విమర్శించారు. కావున దేవాదాయ ధర్మదాయ శాఖ అధికారులు గమనించి నిరుపేదలకు అందుబాటులో ఉండే విధంగా ధరావత్తు సొమ్ము అయినా తక్షణ సిస్తు సొమ్మైనా తగ్గించే ప్రయత్నం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఎండోమెంట్ భూమిలో టేకు చెట్లు విలువైన కలపను ఇప్పటికే దోచుకెళ్ళారని అదే కాకుండా ఇప్పుడు నేటికీ కూడా దోసుకుంటున్న ఎండోమెంట్ అధికారులు సాధ్యం చూస్తున్నారని ఆయన విమర్శించారు. కావున తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి, కలపను అక్రమంగా దోచుకుంటున్న వారిపై చర్యలు తీసుకొని ఎండోమెంట్ భూమిని భూమిలో ఉన్న మొక్కలను కాపాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి. రాజబాబు బి .రమేష్, నాయకులు డి. సురేష్, గోలి ముసలయ్య, కడవల వెంకటరమణ, కడవల అప్పారావు, అన్ని బోయిన కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం కోరుతూ వైసిపి ఇంచార్జ్ ప్రత్యేక పూజలు



చీరాల, జూన్ 25, ప్రజాపాలన : చీరాల మున్సిపల్ పరిధిలోని నల్లగాంధీ బొమ్మ దగ్గర, శివాలయంలో, నూతన కార్యవర్గం రిజిస్ట్రేషన్ అయిన సందర్భంగా, ప్రత్యేక పూజాకార్యక్రమంలో, వైసిపి చీరాల నియో జక వర్గ ఇంచార్జ్ కరణం వెంకటే ష్ పాల్గొన్నారు. నియోజకవర్గం లోని ప్రజల సంక్షేమం కోసం,నియోజకవర్గ అభివృద్ధి కోసం, ఈ సందర్భంగా వైసీపీ ఇన్చార్జి వెంకటేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్య క్రమంలో గౌరవ అధ్యక్షులు స్వర్ణ మల్లికార్జున ప్రసాద్, అధ్యక్షులు కొమ్మ నబోయిన పాపారావు, ప్రధాన కార్యదర్శి జి.వి.జి.రాజు, వ్యవసాయ సలహా మండలి సభ్యు లు పులి వెంక టేశ్వర్లు, మాగం మురళి, హను మకొండ శివ, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి ఇష్టంతో చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు

## రాష్ట్ర ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ అఫ్ ఫారెస్టు ఎన్.ప్రదీప్‌కుమార్





గుడివాడ : ప్రతి దళిత విద్యార్థి కష్టపడి ఇష్టంతో చదివితే ఉన్నత శిఖారాలు అదురోహించ వచ్చునన్ని, అపుడు పేద దళితులకు సహాయం అందించి అంబేద్కర్ వారాసులు అవుతారని రాష్ట్ర ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ అఫ్ ఫారెస్టు ఎన్.ప్రదీవ్‌కుమార్ అన్నారు. శనివారం రాత్రి స్థానిక ఐఎంఏ ఎదురుగా గల ఘంటసాల ఫంక్షన్ హాల్‌లో మాజీ ఐఎఫ్ఎస్ అధికారి కాకొల్లు బస్మకరరావు అధ్వర్యంలో ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలో 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన 25 మంది ఎస్సీ విద్యార్థిని విద్యార్థులకు నగదు పురస్కారం అందిచడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మాజీ జనరల్ పోలీసు డైరెక్టర్ టి.సునీల్‌కుమార్, ఎమ్మెల్యే కైలే అనిల్, మాజీ రాష్ట్ర కమీషనర్ అఫ్ ఇన్‌కాంట్యాక్స్ ఉప్పులేటి దేవిప్రసాద్, మాజీ ఐఎఫ్ఎస్ జూపూడి ప్రసాద్, తాహాశీల్ధార్ డెక్క రాజలక్ష్మి, అసిసెంట్ సివిల్ సర్జన్ డా॥ టి.సూదేష్‌బాబులతో కలసి ప్రదీవ్‌కుమార్ మాట్లాడుతూ భారతదేశానికి తన మేధస్సు ద్వారా సేవలందించ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను అదర్శంగా తీసుకుని విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖారాలు అదురోహించాలన్నారు. మన రాష్ట్రంలో దళితులకు విద్యకు పూర్వి సహకరం అందించింది మిషనర్లీ పాత్ర మరువు లేనిదన్నారు. మేము ప్రభుత్వ పాఠశాలలో చదివి ఇంత ఉన్నత స్థితిలో ఉన్నమన్నారు. ఎంత ఉన్నత స్థితిలో ఉన్న మన మతృభాషను, కన్నతల్లిదండ్రులను, జన్మభూమిని మర్చిపోకుండ ఉ ఒడలన్నారు. జై భీమ్ ఎస్సీ వెల్ఫేర్ సొసైటీ కృష్ణాజిల్లా అధ్వర్యంలో మున్సిపల్,ఎయిడెడ్ పాఠశాలలో 10వ తరగతిలో అత్యధికంగా మార్కులు సాధించిన 25 మంది ఎస్సీ విద్యార్థినీ విద్యార్థులకు నగదు పంపిణి అందించడం గొప్ప విషయమన్నారు. కాకొల్లు బస్మకరరావు లాంటి వ్యక్తి ఇలాంటి కార్యక్రమాలను ముందుండి నడిపించడం అభినందించలసి విషయమన్నారు. తాము ఏస్థితిలో ఉన్న విద్యర్థులకు ప్రోతహాలు అందిచండానికి ముందుట మాన్నరు. ఈ కార్యాక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు ప్రత్తిపాటి అద్భుతరావు అధ్యక్షులు కోడూరు కృష్ణారావు, జనరల్ సెక్రటరీ ఉప్పులేటి రారాజు, కోశాధికారి సింగవరపు మల్లికార్జునరావు, బండి గోవర్ధనరావు, కొత్తూరి విజయ్ కుమార్, ప్రియనాథుడు, రేమల్లి నీలాకాంత్(పసి), దారం ఉపేంద్ర, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఈనెల 29 బక్రీద్ పండుగ సందర్భంగా ఈద్గాలో పారిశుద్ధ్య పనులు



పొన్నూరు జూన్25( ప్రజా పాలన ప్రతినిధి) : పొన్నూరు పట్టణంలోని ఇటికింపాడు రోడ్ లోని ఈద్గా లో పిచ్చి మొక్కలు తొలగించే కార్యక్రమాన్ని మున్సిపల్ సిబ్బంది చేపట్టారు. బక్రీద్ పురస్కరించుకొని ముస్లిం మత పెద్దలు పలు మసీదులు, ఈద్గాల వద్ద పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని వినతి మేరకు మున్సిపల్ కమిషనర్ నయుం అహ్మద్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు ఆదివారం ప్రారంభించారు.

## మాట ఇచ్చాం.. సామాజిక భవనం నిర్మిస్తున్నాం



రాజుపాలెం :పజాపాలన ఎన్నికల సమయంలో సామాజిక భవనం నిర్మిస్తామని మాట ఇచ్చామని, ఇచ్చిన మాట నెరవేర్చుకుంటూ ఎంపీ నిధులు రూ. 25 లక్షలతో ఇక్కడ సామాజిక భవనం నిర్మాణానికి భూమి పూజ చేశామని రాష్ట్ర జలవనరుల శాఖా మాత్యులు అంబటి రాంబాబు అన్నారు. ఆదివారం రాజపాలెం మండలం ఆర్‌ఆర్ సెంటర్లో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలతో కలిసి ఆయన పాల్గొన్నారు. ముందుగా భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి హయాంలో మీరు ఇక్కడ ఇళ్లు నిర్మించుకోవడం జరిగిందని, ఆయనను గుండెల్లో పెట్టుకున్నారని ..,ఆయన తర్వాత జగన్మోహన్ రెడ్డి చక్కటి పరిపాలన అందిస్తున్నారని ఆయనను గెలిపించే బాధ్యత మీదన్నారు. మిమ్మల్ని గుండెల్లో పెట్టుకొని చూసుకునే బాధ్యత మాదని వివరించారు. 87 శాతం మంది ప్రజలు సంతృప్తికరంగా, ప్రభుత్వానికి అండగా ఉన్నారని వివరించారు.నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల అదృష్టం మేరకు పనిచేస్తుందని ప్రజాప్రతినిధులను అనునిత్యం ప్రజల మధ్య వచ్చేందుకు జగన్మోహన్ రెడ్డి ప్రణాళికలు సిద్ధం చేశారని వివరించారు. సామాజిక భవనాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఏపూరి శ్రీనివాసరావు, ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరి, జడ్పిటిసి సభ్యులు దొంటిరెడ్డి సునీత రెడ్డి, సర్పంచ్ పులి బండ్ల అశోక్, మండల నాయకులు మర్రి సుబ్బారెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు ఉన్నారు.

## మా సాయం కోరుతూ మమ్మల్నే ఆక్షేపిస్తారా? కేజ్రీవాల్‌పై ఫైర్..!

(మొదటి పేజీ తరువాయి)

ప్రశాంత్ భూషణ్, యోగేంద్ర యాదవ్, అన్నా ఉద్యమ వ్యవస్థాపకులను కేజ్రీవాల్ వంచించిన విషయం అందరికీ తెలిసిందేనని అన్నారు. కేవలం బీజేపీకి సాయపడేందుకే అవినీతి సొమ్ములను గోవా, గుజరాత్, పంజాబ్, హిమాచల్, ఉత్తరాఖండ్, అస్సాం ఎన్నికల్లో ఆప్ ఖర్చు చేసి కాంగ్రెస్‌ను దెబ్బతీసిందని, ఈ విషయాన్ని తాము ఎప్పటికీ మరచిపోలేమని అన్నారు. సామాన్య వ్యక్తినని (ఆమ్ ఆద్మీ) చెప్పుకుంటూ తన కోసం విలాసవంతమైన భవనం నిర్మించుకుని రూ.171 కోట్ల ప్రజాధనాన్ని కేజ్రీవాల్ దుర్వినియోగం చేశారని మాకెన్ ఘాటుగా విమర్శించారు.

# విద్యార్థులలో స్నజనాత్మక పెంపొందించడమే లక్ష్యం




ఉంగుటూరు,ప్రజా పాలన ప్రతినిధి: కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలం తేలప్రోలు ఉషా రామ ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం చెన్నై స్పేస్ కిడ్జు సహకారంతో స్థానిక విద్యార్థులచే రూపొందించబడిన ఉషా రామ బెలూన్ శాటిలైట్ ప్రయోగం విజయవంతం అయ్యింది, ఈ సందర్భంగా జరిగిన సభలో విద్యార్థులను ఉద్దేశించి ముఖ్యఅతిథి డాక్టర్ పి అనిల్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో మొట్టమొదటిసారిగా ఇంజనీరింగ్ విద్యార్థులు తమ సొంత ఆలోచనలతో తుది రూపం ఇచ్చి బెలూన్ శాటిలైట్ను తయారుచేసి ప్రయోగించడం శుభ పరిణామం విద్యార్థులు చదువుతోపాటు వారి కొత్త ఆలోచనలు పదును పెట్టి సమాజానికి ఉపయోగపడే నూతన ఆవిష్కరణలను ఆవిష్కరించాలని ఆకాంక్షించారు, సినీ నిర్మాతలగా ఎంతో బిజీ షెడ్యూల్ తో కూడా కళాశాల కార్యదర్శి సుంకర అనిల్ విద్యార్థులను తమ కళాశాలలో విద్యార్థులను నూతన ఆవిష్కరణల వైపు ప్రోత్సహించడం హర్షనీయం అన్నారు, ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్ పి గౌతంరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు అంతరిక్షంలో జరిగే పరిణామాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడానికి నిర్వహించే ప్రయోగాలు యువతకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఏపీలో ప్రప్రథమంగా ఉషా రామా ఇంజనీరింగ్ కళాశాల చేపట్టిన బెలూన్ శాటిలైట్ ప్రయోగం ఎంతగానో దోహదపడుతుందన్నారు, భావితరాలకు మంచి జీవితాన్ని అందించడానికి ఉషా రామా ఇంజనీరింగ్ కళాశాల మరిన్ని ప్రయోగాలతో సమాజాభివృద్ధికి నూతన ఆవిష్కరణలను అందించాలి అన్నారు, కాకినాడ జేఎన్టీయూలో పరిధిలోని ఉషా రామ ఇంజనీరింగ్ కళాశాలలో తొలి అంతరిక్ష ప్రయోగం జరగటం సంతోషంగా సంతోషంగా ఉంది అన్నారు, విద్యార్థుల దీన్ని స్ఫూర్తిగా తీసుకొని తమలో దాగివున్న ఆలోచనలతో పదును పెట్టి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు, ప్రిన్సిపాల్ జివికేఎస్వి ప్రసాద్ మాట్లాడుతూ తమ విద్యార్థులు భావి భారత సైన్టిస్టులుగా సమాజానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దటమే తమ లక్ష్యం అని అన్నారు, ఈ కార్యక్రమాన్ని ఇంత విజయవంతంగా చేసిన తమ విద్యార్థులను, కళాశాల ఉపాధ్యాయులను పేరుపేరునా అభినందించిన ఉషా రామ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ సుంకర రాంబ్రహ్మం అభినందించారు,

# రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం

## తెలుగు దేశం పార్టీ చీరాల నియోజక వర్గ ఇన్చార్జి ఎం.ఎం.కొండయ్య



వేటపాలెం : "భవిష్యత్తుకు గ్యారంటీ", రాష్ట్ర అభివృద్ధి తెలుగు దేశం పార్టీతోనే సాధ్యమని, ఆంధ్రప్రదేశ్ కు సంపద సృష్టించి, ప్రజల అభ్యున్నతికి, రాష్ట్రాభివృద్ధిని చేయగల ఏకైక నాయకుడు నారా చంద్రబాబు అని, చీరాల నియోజకవర్గ ఇన్చార్జి యం.యం. కొండయ్య తెలిపారు. చీరాల నియోజకవర్గ పరిధిలోని, వేటపాలెం మండలం పందిళ్ళపల్లి గ్రామంలో, తోకపేటలో ఇంటింటికి భవిష్యత్తు భరోసా కార్యక్రమం నిర్వహించారు. తెలుగు దేశం పార్టీ అమలు పరిచే సంక్షేమ పథకాలను వివరిస్తూ, ఇంటింటికి కరపత్రాలు పంచుతూ, ప్రజలు తెలుగు దేశానికి మద్దతు యివ్వాలని మంచి పరిపాలన అందించేది తెలుగుదేశం పార్టీ అని తెలిపారు. కార్యక్రమంలో నాసిక వీరభద్రయ్య, బొగ్గుల పార్థసారథి, పేరిశెట్ల బాల చంద్ర, నక్కల రమణారావు, యారాసు బసవేశ్వరావు, గుత్తి శివయ్య, నాసిక నాగమల్లేశ్వరావు, గుత్తి కోటి వీరయ్య, గుత్తి లింగ మూర్తి, జాగాబత్తుని పోతు రాజు, కోలుకుంది బాలసుబ్ర మణ్యం, బొడ్డు వెంకట సుబ్బా రావు, యర్రా శివనాగ మల్లేశ్వ రి, మాచర్ల శివయ్య, శిఖాకొల్లి సత్య నారాయణ, కోనంకి శ్రీని వాసరావు, గజవల్లి శ్రీనివాసరావు, గంజి పురుషోత్తం, వెంగళ భరత్, ఒలుకుల అయ్యప్ప, తేలప్రోలు నాగేశ్వరరావు, పల్లగొర్ల బాలసుబ్రమణ్యం, నరాల తిరుపతి రాయుడు, పలగర్ల మస్తాన్రావు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: ఎమ్మెల్యే కిలారి



పొన్నూరు జూన్25( ప్రజా పాలన ప్రతినిధి) :వచ్చే నెల1వ తారీకు నుంచి 31వ తారీకు వరకు జరిగే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పొన్నూరు ఎమ్మెల్యే కిలారి రోశయ్య అన్నారు. ఆదివారం స్థానిక వైసీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా మండల, పట్టణం లోని మండల స్థాయి అధికారులు రెండు టీంలుగా ఏర్పడి ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి కుటుంబాన్ని దర్శించి సంక్షేమ పథకాలు అందించే విధంగా కృషి చేయాలని ఆయన సూచించారు. పొన్నూరు మండలంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నూరు శాతం విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# చిత్తశుద్ధితో చంద్రాల గ్రామాభివృద్ధి

## మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు



ఎన్టీఆర్ జిల్లా, మైలవరం, ప్రజాపాలన ప్రతినిధి జూన్ 25: మైలవరం మండలం చంద్రాల గ్రామ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేసినట్లు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ వెల్లడించారు. ఆయన ఆదివారం చంద్రాల గ్రామంలో సొసైటీ నూతన భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ సహకార సంఘం భవనానికి రూ.32 లక్షలు, లాకర్లకు మరో రూ.5.లక్షలను మంజూరు చేసినట్లు వెల్లడించారు.నాడు-నేడు కింద రూ.1.20 కోట్లతో అన్ని పాఠశాలల భవనాలు నిర్మించామన్నారు. రూ.95 లక్షలతో సీసీ రహదారులు, రూ.65 లక్షలతో డ్రైనేజీలు నిర్మించామన్నారు. రూ.62 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధునికీకరణ, మరో రూ.8లక్షలతో స్కూల్ భవనం పూర్తి చేసినట్లు వెల్లడించారు. సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్రం (ఆర్.బి.కె)భవన నిర్మాణాలు చివరి దశకు చేరి తుది మెరుగులు దిద్దుకుంటున్నాయన్నారు.గ్రామంలో 380 మంది పేదలకు ఇళ్లస్థలాలు, పక్కాగృహాలను మంజూరు చేశామన్నారు. ఎస్.టీలు 14 మందికి గృహ నిర్మాణాలకు ఒక్కొక్కరికి ట్రైబల్ వెల్ఫేర్ కార్పొరేషన్ నుంచి రూ.63 వేల చొప్పున మంజూరు చేసినట్లు వెల్లడించారు. తుమ్మల గన్నవరంలో రూ.25 లక్షల వ్యయంతో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఇటీవల శంకుస్థాపన చేసినట్లు వెల్లడించారు.నీతి నిజాయితీగా పరిపాలన చేస్తూ నియోజకవర్గ అభివృద్ధి కోసం అంకితభావంతో కృషి చేస్తుంటే ప్రతిపక్ష నేతలకు మింగుడు పడటం లేదని విమర్శించారు. ఇకనైనా మాజీమంత్రి తప్పుడు ప్రచారం మానుకోవాలని హితవు పలికారు. తాము చేసిన అభివృద్ధి గ్రామాల్లో ప్రత్యక్షంగా కనిపిస్తుందని, దీనికి ప్రత్యేకంగా శ్వేతపత్రం విడుదల చేయాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ స్పష్టం చేశారు.


# నేషనల్ హ్యూమరైట్స్ కౌన్సిల్ జాతీయ సమావేశానికి హాజరైన తిరుపతి జిల్లా ఎన్ హెచ్ ఆర్ సి సభ్యులు



తిరుపతి జిల్లా ప్రజాపాలన న్యూస్. విజయవాడ లోని మాకినేని ఆడిటోరియంలో జరిగిన జాతీయ సమావేశానికి తిరుపతి జిల్లా నుంచి జిల్లా అధ్యక్షులు జడ్డ చంద్రశేఖర రావు, వైస్ ప్రెసిడెంట్ మునిరత్నం, జనరల్ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్, స్టేట్ జనరల్ సెక్రెటరీ రమేష్, శ్రీకాళహస్తి డివిజన్ ప్రెసిడెంట్ మెరం చంద్రశేఖర్, గూడూరు ప్రెసిడెంట్ కోటి మాధవరావు, బాలయ్య పల్లి కన్వీనర్ నర్సింగారావు, గూడూరు రూరల్ వైస్ ప్రెసిడెంట్ కోటి మధుసూదన్ రావు, ఓసిలి మండలం ప్రెసిడెంట్ శ్రీనివాస్ యాదవ్, తడ మండలం ప్రెసిడెంట్ గోపి, బాలయ్య పల్లి ప్రెసిడెంట్ దాము రెడ్డి, సత్య వేడు జనార్ధన్ మొదలగువారు పాల్గొన్నారు.

# బాజాపాను భ్రష్టుపట్టించి..తెదేపాలో చేరావ్..?

**ఇన్చార్జివి... ఎన్నికల దాకా ఉంటావా?**
**జగన్ చిటికెన వేలు గోరు కూడా సరిపోవు కన్నా..**
**చవాకులు పేలితే.. సహించేది లేదు వస్తాద్..!?**
**కన్నా లక్ష్మీనారాయణపై నిప్పులు చెరిగిన మంత్రి అంబటి**



సత్తెనపల్లి: ప్రజాపాలన భారతీయ జనతా పార్టీ ఎన్నికల సమయంలో అభ్యర్థులకు పంపించిన డబ్బును కూడా మింగేసిన నువ్వా వైఎస్ కుటుంబం గురించి మాట్లాడేది..?, అమిత్ షా అని అడిగినా, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజును అడిగిన నీ చరిత్ర చెబుతారని..నువ్వా జగన్ ను విమర్శించేదని రాష్ట్ర జల వనరుల శాఖామంత్రి అంబటి రాంబాబు.. మాజీ మంత్రి, తెదేపా నేత కన్నా లక్ష్మీనారాయణపై నిప్పులు చెరిగారు. సత్తనపల్లి తెదేపా ఇన్చార్జ్ కన్నా లక్ష్మీనారాయణ ఆ పార్టీ అంతర్గత సమావేశంలో సమావేశంలో వైయస్ రాజారెడ్డి పై చేసిన వ్యాఖ్యలకు వ నిరసనగా అంబటి పాత్రికేయులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కన్నా వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ బిజెపిని భ్రష్టు పట్టించి తెదేపాలో చేరిన నువ్వా వైఎస్ కుటుంబాన్ని విమర్శించేదంటూ దుయ్యబట్టారు.

## శ్రీనివాస్ కు సేవా పురస్కార్ అందించిన డాక్టర్ బొడ్డపాటి దాసు..



తల్లాడ, జూన్ 25 (ప్రజాపాలన న్యూస్): ఖమ్మం జిల్లా శనివారం మునిసిపాలిటీ గట్టయ్య సెంటర్ పరిధిలో గల సమావేశ ప్రాంగణంలో మేప్మా వెలుగు ఐకేపీ డ్వాక్రా మహిళలకు మహిళా చట్టాల పై వస్తు వినియోగదారులు పాటించవలసిన నిబంధనలపై పలువురు వక్తలు న్యాయ నిపుణులు ప్లీడర్లు సామాజిక కార్యకర్తలు మునిసిపాలిటీ అధికారులు తగిన సలహాలు సూచనలు అందించడం జరిగింది. అనంతరం మా రత్నమ్మ స్వచ్ఛంద సేవా సొసైటీ నిర్వాహకులు ఇశ్నపల్లి శ్రీనివాస్ ప్రస్తుత సమాజలో పేద గిరిజన దళిత బహుజనులకు బాట చారులకు అడవి బిడ్డలకు చేస్తున్న సేవాలు చాలా గొప్పవి అంటూ కొనియడి మెమెంటో జ్ఞాపిక ధ్రువపత్రం అందించి శాలువా సత్కారాలతో సత్కరించి అభినందించడం స్లేఘనీయం అంటూ సన్మానించిన రెండు తెలుగు రాష్ట్రాల సామాజిక కార్యకర్తలు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షుడు సంస్థ అధినేత ఫౌండర్ డాక్టర్ బొడ్డపాటి, దాసు. ఆంధ్రా హైకోర్టు ,న్యాయవాదీ అరుణాచాలం ,సీనియర్ అడ్వకేట్ నరేంద్ర స్వరూప్.అయ్యప్ప .చిరంజీవి, రాజా, కల్లూరు రుక్మిణి యాదవ్ అసిస్టెంట్ కమిషనర్ మల్లీశ్వరి, మేప్మా , డి యమ్ సి,యస్ ,సుజాత.టి యమ్ సి, జి, సుజాత. సి ఓ యస్, రోజా. సల్మా. ద్రౌపది ఉపేంద్ర. టి యల్ యాప్, ప్రెసిడెంట్ ,జ్యోతి. టి యల్ యాప్ ,ఈ సి నంబర్స్, సుజాత, ఉమా, పద్మా, కొప్పుల నాగమణి, ఎస్తేరు, కిరణ్ కుమార్, నిర్మల, నాని, శశి కిరణ్, సి హెచ్ , రామ కోటేశ్వరరావు,ముదిగొండ నాగమణి, యేసు,మురళీ, రవి, రాము, యన్ జీ వో మా రత్నమ్మ స్వచ్ఛంద సేవా సొసైటీ చైర్మన్ ఇశ్నపల్లి శ్రీనివాస్ డ్వాక్రా మేప్మా ఐకేపీ పలు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## రైతుబంధు పథకాన్నిరైతులు సద్వినియోగం చేసుకోవాలి మక్కపల్లి స్వరూప శ్రీనివాస్



ఇబ్రహీంపట్నం జూన్ తేదీ25 ప్రజాపాలన ప్రతినిధి 18-06-23 వరకు దరణిలో పేర్లం నమోదైన రైతులందరూ వానాకాలం రైతుబంధు కి అర్హులు.గతంలో రైతు బంధుకు దరఖాస్తు ఇచ్చినవారు ఇప్పుడు ఇవ్వవలసిన అవసరం లేదు. ఇచ్చిన దరఖాస్తులన్నీ ఆన్లైన్ లో నమోదు చేయబడతాయి. ఇంకా రైతుబంధుకు దరఖాస్తుచేసుకోనివారు..దరఖాస్తు ఫారంతో పాటు బ్యాంక్ అకౌంట్, ఆధార్, పాస్ బుక్, నామినీ ఆధార్ లతో యాచారం మండల వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించగలరు.రైతుబంధు దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేది:-లి30/06/23లి వ్యవసాయ శాఖకు వచ్చిన దరఖాస్తులన్నీ స్కాన్ చేసి పోర్టల్ లో నమోదు చేయడానికి మూడు రోజుల పైగా సమయం పడుతుంది కాబట్టి చివరి తేది కన్నా ముందుగానే దరఖాస్తు చేసుకోగలరు.మన తెలంగాణా ముఖ్యమంత్రి కేసిఆర్ గారు ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన రైతు బంధు పథకాన్ని రైతులందరూ ఉపయోగించుకోవాలి.మక్కపల్లి స్వరూప శ్రీనివాస్నక్కర్తమేడిపల్లి, మాల్కిజ్ గూడ,నానక్ నగర్ గ్రామల సహకార సంఘం సోసైటి డైరెక్టర్‌లి ఒక ప్రకటణలో తెలిపారు.

## భగవంతుని చల్లని దీవెనలు ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ నాపై ఉంటాయి.

చేవెళ్ల జూన్ 25,(ప్రజాపాలన): చేవెళ్ల నియోజవర్గంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక నిర్వహించిన, భగవంతుని చల్లని దీవెనలు





ప్రజల ఆశీస్సులతో ఉంటాయని టిఆర్ఎస్ తాండూర్ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి అన్నారు. కర్ణాటక రాష్ట్రంలోని మంగళూరులో ప్రయాణిస్తున్న ఎమ్మెల్యే కారుకు పెను ప్రమాదం చోటుచేసుకుంది. శనివారం 24 శృంగేశ్వరపేట నిదర్శించుకునేందుకు వెళ్తుండగా మంగళూరు సమీపంలో రోడ్ క్రాస్ చేస్తుండగా కారు అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న చెట్టును ఢీకొట్టింది ఈ ప్రమాదం నుంచి తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి సురక్షితంగా బయటపడ్డారు. కారు ప్రమాదం నుంచి నేను సురక్షితంగా బయటపడడానికి ఆ భగవంతుడు చల్లని దీవెనలు ప్రజల ఆశీస్సులతో ప్రమాద నుంచి తప్పించుకున్నానని అన్నారు. ఆదివారం చేవెళ్ల మీదుగా హైదరాబాద్ వెళుతూ చేవెళ్ల నియోజకవర్గం వెంకటేశ్వర ఆలయంలో మద్దెల రామకృష్ణ అడ్వాకేట్ ఆధ్వర్యంలో కార్యకర్తలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తూర్పులింగారెడ్డి, మరియు అశోక్, శ్రీనివాస్ రెడ్డి, నరేందర్ గౌస్ బాయ్, నరసింహ, మరియు రోహితన్న అభిమానులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాలో రసవత్తరంగా పాలిటిక్స్

## పొంగులేటి అనుచరులకు బిగ్ షాక్.. పాత కేసులపై పోలీసుల నోటీసులు?



ఖమ్మంజిల్లా :జూన్ 25 , ప్రజాపాలన: తెలంగాణలో రాజకీయాలు రసవత్తరంగా మారిపోయాయి. ఇక, ఖమ్మం జిల్లాలో పాలిటిక్స్‌లో కీలక పరిణామం చోటుచేసుకుంది. అయితే, పొంగులేటి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీలో చేరడం ఖాయమైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన అనుచరులను అధికార బీఆర్ఎస్ పార్టీ టార్గెట్ చేసినట్టు తెలుస్తోంది.తాజాగా పొంగులేటి అనుచరులపై పాత కేసులు తిరగదోడుతున్నారు. అందులో భాగంగానే పొంగులేటి శ్రీనివాస్ ప్రధాన అనుచరులు తుళ్లూరి బ్రహ్మయ్య, డీసీసీబీ మాజీ ఛైర్మన్ మువ్వా విజయ్ బాబుపై పోలీసులు నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేశారు. ఈ క్రమంలో ఏడాది క్రితం ఓ ఘటన ఆధారంగా కేసు నమోదు చేసినట్టు తెలుస్తోంది. ఇక, డీసీసీబీ మాజీ ఛైర్మన్ విజయ్ బాబు బ్యాంకు కేసును సీఐడీకి అప్పగించే అవకాశం కూడా ఉన్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో పొంగులేటి మద్దతుదారులు స్పందించారు. రాజకీయ ఎత్తుగడలో భాగంగానే కక్షపూరితంగా బీఆర్ఎస్ ప్రభుత్వం కేసులు నమోదు చేసినట్టు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇదిలా ఉండగా.. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డితో పొంగులేటి ఆదివారం ఢిల్లీకి వెళ్తున్నారు. పార్టీలో చేరికపై రాహుల్ గాంధీతో వీరు చర్చించనున్నారు. ఈ క్రమంలో ఖమ్మంపై కాంగ్రెస్ పార్టీ ఫుల్ ఫోకస్ పెట్టింది. వచ్చే ఎన్నికల్లో పదికి పది స్థానాల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. దీంతో, అధికార బీఆర్ఎస్ పార్టీ అలర్ట్ అయ్యింది. సీఎం కేసీఆర్ కూడా ఖమ్మంపై ప్రత్యేకంగా ఫోకస్ చేశారు. మంత్రి పువ్వాడ అజయ్‌తో మాట్లాడుతూ అక్కడి పొలిటికల్ సమీకరణాలను తెలుసుకుంటున్నారు. అటు, బీజేపీ కూడా ఖమ్మం రాజకీయాలను పరిశీలిస్తోంది. దీంతో, ఖమ్మంలో పొలిటికల్ వాతావరణం హీటెక్కింది.

## ఘనంగా మాజీ ప్రధాని విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ 92వ జయంతి వేడుకలు



మంచిర్యాల టౌన్, జూన్ 25, ప్రజాపాలన: మాజీ ప్రధాని విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ 92వ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ బీసీ జాగృతి ఆధ్వర్యంలో మంచిర్యాల పట్టణంలోని ఐబి చౌరస్తానందు ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ బీసీ జాగృతి పట్టణ అధ్యక్షులు వైద్య భాస్కర్ మాట్లాడుతూ వీపీ సింగ్ మండల్ కమిషన్ సిఫారసులను అమలు చేయుటలో భాగంగా తన పదవికి గండం వస్తుందని తెలిసి కూడా బీసీ బిడ్డల కోసం విద్యా ఉద్యోగాలలో రిజర్వేషన్లను కల్పించాడు ఆయన తన మాటల్లో పలుమార్లు వెనుకబడిన తరగతులు ఎప్పుడైతే అభివృద్ధి పథంలో ఆర్థికంగా ముందడుగు వేస్తాయో అప్పుడే దేశం మొత్తం అభివృద్ధి చెందుతుందని లేనియెడల కేవలం సంపన్న వర్గాలు మాత్రమే అభివృద్ధి చెందారని వారితో పోటీ పడాలంటే వెనుకబడిన వర్గాలకు విద్యా ఉద్యోగాలతో పాటు చట్టసభల్లో కూడా రిజర్వేషన్లు కల్పించాలని అదేవిధంగా మండల కమిషన్ సిఫారసులను అమలు చేయాలని పలుమార్లు తన భావాలను వ్యక్తం చేశారు బీసీలకు విద్యా ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించిన వెంటనే ఆయన తన పదవిని కోల్పోయారు వీపీ సింగ్ లాగే తనకంటే పది సంవత్సరాల ముందు ప్రధానిగా ఉన్న మొరార్జీ దేశాయి కూడా మండల కమిషన్ సిఫారసులను అమలు చేయాలని గట్టిగా ముందడుగు వేసే క్రమంలో ఆయన తన పదవిని కోల్పోయాడు అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ జాగృతి జిల్లా నాయకులు మంచెర్ల సదానందం వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టాల మల్లేష్ ప్రధాన కార్యదర్శి జక్కుల రాజు కోశాధికారి సల్ల విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## పాషా నరహరి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కంటి పరీక్ష నిర్వహించారు





ఇబ్రహింపట్నం జూన్ తేది 25 ప్రజాపాలన ప్రతినిధి :పాషా నరహరి మొమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నార్త్ అమెరికా తెలుగు అశోషియాన్ సహకారంతో మంచాల మండలం ఆరుట్ల గ్రామం లోని హైస్కూల్ లో కంటి పరీక్ష కేంద్రం నిర్వహించడం జరిగింది మండలం మొత్తం దాదాపు 500మంది ప్రజలు పాల్గొన్నారు దింట్లో 50 మంది కంటి ఆపరేషన్ కు సెలెక్ట్ అయ్యారు వీరికి గచ్చిబౌలి లోని శంకర హాస్పిటల్ లో లో ఆపరేషన్ చేస్తారు ఈ తెలుగు అశోసియాన్ ద్వారా ఇప్పటికే తెలుగు రాష్ట్ర లలో పేద ప్రజలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యల పరిష్కారం కోసం పని చేస్తుంది ఈ కార్యక్రమంలో నార్త్ అమెరికా తెలుగు సంఘం అధ్యక్షులు బాపయ్య చౌదరి , పాషా నరహరి మొమోరియల్ ట్రస్ట్ అధ్యక్ష కార్యదర్శులు నర్సింహా రావ్ , పగడాల యాదయ్య ట్రస్ట్ ఉపాధ్యక్షులు చంద్రమోహన్ శ్యాం సుందర్, శ్రీనివాస్ రెడ్డి, రావుల జంగయ్య సహాయ కార్యదర్శులు సిలివేరు రాజు, మార బుగ్గరాములు, గోపాల్, సభ్యులు ఆరుట్ల సర్పంచ్ విష్ణు వర్ధన్ రెడ్డి,చిదేడ్, రంగాపూర్ సర్పంచ్ రమాకాంత్ రెడ్డి, మమత పోచమని కృష్ణ, ఆవుల యాదయ్య, జంగయ్య, ఆఫీజ్, లెనిన్ పాల్గొన్నారు.

## పీపుల్ మార్చ్ పాదయాత్రలో ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు



ఎర్రుపాలెం జూన్ 25 ప్రజాపాలన ప్రతినిధి ఎర్రిపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో శాసనసభలు బట్టి విక్రమార్కు సంఘీభావంగా మండల కాంగ్రెస్ కార్యకర్తలు కలిసి పాదయాత్రకు సంఘీభావం తెలిపారు భాగం,, రాత్రి. 8. గంటలకు సూర్యాపేట జిల్లాలో,, మూసీ నది, దగ్గర, స్థానిక శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర, సీఎల్పీ నాయకుల,, భట్టి విక్రమార్క మల్లు తో,, పాదయాత్రలో పాల్గొన్న, ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ కమిటీ, అధ్యక్షులు. వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, టిపిసిసి, మెంబర్, శీలం ప్రతాపరెడ్డి, ఉపాధ్యక్షులు, బండారు నరసింహారావు, అనుమోలు వెంకట కృష్ణారావు, పత్తిపాటి దానేలు, పి ప్రసాద్, ఎన్ వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు.

## రోహిత్ రెడ్డికి గుడిలో తప్పిన ప్రమాదం



తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి. తాండూర్ శాసనసభ్యులు పంచాంగుల (పైలెట్) రోహిత్ రెడ్డి గుడిలో ప్రమాదం తప్పింది. శాసనసభ్యులు కర్ణాటక రాష్ట్రంలోని ఉడిపి ,మణుగూరు దగ్గర శృంగార కేరి ఆలయంలో పూజలు చేసి కొన్ని దర్శించుకుని వస్తుండగా సమీపంలో అతని వాహనానికిత్రుటిలో ప్రమాదం తప్పింది. ఆదివారం రోజు తాండూర్ లోనే అతని నివాసగృహానికి వచ్చి సుమారు 1100 టెంకాయలను నివాసగృహా0 ముందు పైలట్ రోహిత్ రెడ్డి అతని తండ్రి విటల్ రెడ్డి పలువురు నాయకులు తో కలిసి కార్యకర్తలు టెంకాయలను పగలగొట్టారు. త్రుటిలో పెద్ద ప్రమాదం తప్పిందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజు గౌడ్ , యాలాల మండల ఎంపీపీ అధ్యక్షులు బాలేశ్వర్ గుప్తా, తాండూర్ పట్టణ అధ్యక్షులు అప్పునయుం, తాండూర్ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి , నాయకులు కార్యకర్తలు పుష్పగుచ్చాలు వేసి లో పెద్ద ప్రమాదం తప్పిందని పరామర్శించారు .సందర్భంగా శాసనసభ్యుడు పంచాంగుల( పైలెట్) రోహిత్ రెడ్డి మాట్లాడుతూ తాండూర్ ప్రజల ,కార్యకర్తల ఓటర్ల ఆశీస్సులతో తనకు పెద్ద ప్రమాదం తప్పిందని రెడ్డి అన్నారు. తనపై ఉన్నందునే పెద్ద ప్రమాదం నుండి బయటపడ్డానని తాండూర్ ప్రజలకు మంచే జరగాలని ఆయన కోరారు.

## గడప గడపకు బీజేపీ విశేష స్పందన



ఇబ్రహింపట్నం జూన్ తేది 25 ప్రజాపాలన ప్రతినిధి :జన్ సంపర్క్ అభియాన్ లో భాగంగా ఇంటింటికీ బీజేపీ కార్యక్రమం మంచాల మండల పరిధిలోని లోయపల్లి గ్రామంలో కొనసాగింది పాల్గొనవారు.గ్రామ ఉప సర్పంచ్ కొప్పుల వెంకటేష్. వైస్ ఎంపీపీ పొలాగోని రాజేశ్వరి బూత్ అధ్యక్షులు 75వ బూత్ సుంకరి మహేష్76వ బూత్ గోపాగోని రమేష్ 77వ బూత్ చెరుకు జంగయ్య ఓబీసీ మంచల మండల్ ఉప అధ్యక్షుడు కలగొని శేఖర్ గ్రామ అధ్యక్షుడు మోర శ్రీశైలం మూల వెంకటేష్ పొలాగోని వినయ్ రాజు సుగురి మహేష్ మిద్ద శివ పాల్గొనడం జరిగింది.

# పేద మధ్యతరగతి ప్రజలకు అండగా ఉంటా: బండారి లక్ష్మారెడ్డి



మేడిపల్లి, జూన్ 25 (ప్రజాపాలన ప్రతినిధి) :బండారి లక్ష్మారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రామంతపూర్ డివిజన్ నేతాజీ నగర్లో ఆయుష్మాన్ భారత్ ద్వారా ప్రతి సంవత్సరం కుటుంబానికి మొత్తానికి ఐదు లక్షల రూపాయలు ఉచిత వైద్య సహాయానికి అందిస్తున్న ప్రైవేట్ మరియు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యానికి ఉపయోగపడే తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య శ్రీ ట్రస్ట్, పిఎంజెఏవై కార్డులు ఉచితంగా నమోదు చేసే కార్యక్రమానికి బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు భారాస రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఉచితంగా నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పిఎంజెఏవై కార్డుల ద్వారా అనేక కార్పొరేటర్ స్థాయి వైద్యానికి ఉపయోగపడే ఈ కార్డును ప్రతి ఒక్కరు తమ పేరును నమోదు చేసుకుని ఉచితంగా ఈ కార్డును పొందగలరని మరియు ఓటర్ కార్డు నమోదు చేసుకుని వారు బి ఎల్ ఆర్ చారిటబుల్ ద్వారా ఓటర్ కార్డు నమోదు కార్యక్రమం చేపడుతున్నారని రానున్న రోజుల్లో పేద బడుగు బలహీన వర్గాలకు ట్రస్ట్ ద్వారా అనేక కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భారాస సీనియర్ నాయకులు సాయి జన్ శేఖర్, ప్రగతి నగర్ కాలనీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, ఇంద్ర నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఆపిల్ శ్రీనివాస్, నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చాంద్ పాషా, బి ఎల్ ఆర్ ట్రస్ట్ సభ్యులు నరేష్, సూరం శంకర్, జాంగిర్, చిన్నారావు,రాజు యాదవ్, బోసాని పవన్ కుమార్, కృష్ణ యాదవ్, ఆకాష్, మున్నా, టిల్లు యాదవ్, పాల్గొన్నారు.

# అదిరే రెస్పాన్స్ తో "భోళా శంకర్" టీజర్.!




మెగాస్టార్ చిరంజీవి హీరోగా దర్శకుడు మెహర్ రమేష్ తో తెరకెక్కిస్తున్న లేటెస్ట్ యాక్షన్ ఎంటర్టైనర్ చిత్రం "భోళా శంకర్" కోసం అందరికీ తెలిసిందే. మరి తమిళ చిత్రం వేదాళం కి రీమేక్ గా తెరకెక్కిస్తున్న ఈ చిత్రం తెలుగులో టీజర్ తో మంచి బజ్ అయితే ఈ సినిమాపై నెలకొంది. ఇక ఈ చిత్రం టీజర్ కి అయితే ఇప్పుడు అదిరే రెస్పాన్స్ కంటిన్యూ అవుతుంది.మరి లేటెస్ట్ గా అయితే 12 మిలియన్ వ్యూస్ అయితే క్రాస్ చేసి అదరగొడుతుంది. మొత్తానికి అయితే మాస్ ఆడియెన్స్ ని బాగానే ఆకట్టుకునేలా ఉన్న ఈ చిత్రం థియేట్రికల్ గా ఎలాంటి రెస్పాన్స్ అందుకుంటుందో చూడాలి. ఇక ఈ చిత్రంలో తమన్నా హీరోయిన్ గా నటిస్తుండగా కీర్తి సురేష్ చిరు చెల్లెలి పాత్రలో అయితే నటిస్తుంది. అలాగే మహతి స్వర సాగర్ సంగీతం అందిస్తుండగా అనిల్ సుంకర భారీ బడ్జెట్ తో ఈ సినిమాని నిర్మాణం వహించారు.

# ఫన్ రైడ్ గా సామజవరగమన




యంగ్ హీరో శ్రీవిష్ణు ఎప్పటికప్పుడు కొత్త కొత్త కథలతో సినిమాలు చేస్తూ తన ఇమేజ్ పెంచుకునే ప్రయత్నం చేస్తున్నారు. అందుకే ఈ హీరో నుంచి మూవీ వస్తోంది అంటే కచ్చితంగా ఏదో కొత్తదనం ఉంటుందనే అభిప్రాయం ఆడియన్స్ లో ఉంది. ప్రస్తుతం శ్రీవిష్ణు సామజవరగమన అనే మూవీతో ప్రేక్షకుల ముందుకి రావడానికి సిద్ధమయ్యారు. త్వరలో రిలీజ్ కాబోతోంది. ప్రస్తుతం ఈ మూవీ ప్రమోషన్స్ యాక్టివిటీస్ నడుస్తున్నాయి. రాజేష్ దండ నిర్మాణంలో రామ్ అబ్బరాజు దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కింది. రెబ్బ మౌనిక ఈ చిత్రంతో హీరోయిన్ గా టాలీవుడ్ లోకి అడుగుపెడుతోంది. సీనియర్ యాక్టర్ శ్రీవిష్ణు తండ్రి పాత్రలో నటించారు. తాజాగా ఈ మూవీ ట్రైలర్ మెగాస్టార్ చిరంజీవి చేతుల మీదుగా లాంచ్ అయ్యింది. ఇక ట్రైలర్ లోకి వెళ్తే మధ్యతరగతి ఫ్యామిలీకి చెందిన బాలు సినిమా థియేటర్ లో వర్క్ చేస్తూ వచ్చిన జీతంతో ఫ్యామిలీని పోషిస్తూ ఉంటాడు. అయితే బాలు ఫాదర్ నరేష్ విపరీతంగా ఖర్చు చేస్తూ ఉంటాడు. డబ్బులు లెక్కలు వేసుకునే బ్రతికేసే బాలుకి అమ్మాయిలతో లవ్ అంటే అస్సలు ఇష్టం ఉండదు. అలాంటిది ఓ అమ్మాయి వాడిని లవ్ చేస్తూ ఇంటికే వచ్చేస్తుంది. ఇక ఐ లవ్ యు చెప్పే ప్రతి అమ్మాయితో రాఖీ కట్టించుకునే బాలుగాడి లవ్ ఈ గాడికి చేరింది అనేది ఈ మూవీ కథ. అయితే ట్రైలర్ లో కథని పెద్దగా రివీల్ చేయకుండా కంప్లీట్ గా ఎంటర్టైన్మెంట్ ఎలివేషన్ చేశారు. తండ్రి కొడుకుల బాండింగ్ లో కావాల్సినంత ఫన్ జెనరేట్ చేశారు. అలాగే హీరో, హీరోయిన్స్ మధ్య కూడా లవ్ అండ్ రొమాన్స్ కంటే ఫన్ ని ఎలివేట్ చేశారు. ఇలా అవుట్ అండ్ అవుట్ ఫన్ అండ్ ఎంటర్టైన్మెంట్ తో ట్రైలర్ కట్ చేశారు. జూన్ 29న ఈ మూవీ రిలీజ్ కాబోతోంది. శ్రీవిష్ణు నుంచి చివరిగా వచ్చిన అల్లూరి ఆశించిన స్థాయిలో హిట్ కాలేదు. మరి అవుట్ అండ్ అవుట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా వస్తోన్న ఈ చిత్రం ఈ మేరకు అతనికి హిట్ ఇస్తుందనేది వేచి చూడాలి.

# "ఓజి" లో మరో బిగ్గెస్ట్ ఎడిషన్.?




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ చిత్రాల్లో యంగ్ అండ్ టాలెంటెడ్ దర్శకుడు సుజీత్ తో చేస్తున్న భారీ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం "ఓజి" కూడా ఒకటి. మరి అంతకంతకు హైప్ పెంచుకుంటూ వెళ్తున్న ఈ భారీ చిత్రంలో క్యాస్టింగ్ పరంగా కూడా ఎంతో ఆసక్త నెలకొంది. అటు తమిళ్ సహా హిందీ నుంచి కూడా కీలక పాత్రలు కోసం సుజీత్ ఇంట్రెస్టింగ్ క్యాస్టింగ్ ని సెట్ చేస్తుండగా లేటెస్ట్ గా మరో క్రేజీ బజ్ అయితే "ఓజి" పై వినిపిస్తుంది. అయితే ఈ చిత్రంలో పవన్ కి తండ్రి పాత్రలో బాలీవుడ్ బిగ్ బి అమితాబ్ బచ్చన్ అయితే కనిపించే ఛాన్స్ ఉందని ఓ క్రేజీ రూమర్ ఇపుడు వినిపిస్తుంది. మరి ఇది ఎంతవరకు నిజం అనేది తెలియాల్సి ఉంది. ఇక ఈ చిత్రంలో హీరోయిన్ గా ప్రియాంక అరుళ్ మోహన్ నటిస్తుండగా థమన్ సంగీతం అందిస్తున్నాడు. డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ వారు భారీ బడ్జెట్ తో నిర్మాణం వహిస్తున్నారు.

# టాలీవుడ్ నుంచి ఓకే ఒక్కడు




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా తెరకెక్కిన చిత్రం ఆదిపురుష్. ఈ సినిమా ఇటీవల రిలీజ్ అయి.. విమర్శలు వివాదాల్లో చిక్కుకుంది. ఎన్నో అంచనాల నడుమ ఈ సినిమా రిలీజ్ అయినప్పటికీ.. ఇందులోని పాత్రల ఆహార్యం గ్రాఫిక్స్ డైలాగులు ప్రేక్షకులను మెప్పించలేకపోయాయి. తాజాగా చిత్ర బృందం హనుమాన్ డైలాగ్ ల్లో మార్పులు చేసిన సంగతి తెలిసిందే. ఓం రౌత్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో ప్రభాస్ రాముడిగా కృతి సనన్ సీతగా కనిపించారు. సైఫ్ అలీఖాన్ రావణుడిగా కనిపించాడు. ఈ సినిమాలో రావణుడి ఆహార్యం మీద వివాదాలు విమర్శలు తలెత్తాయి. రావణుడి తలల అమరికపై కూడా సోషల్ మీడియాలో చాలా ట్రోల్స్ వచ్చాయి. ఈ సినిమా ఇప్పటికీ ట్రోలింగ్ కు గురువుతోంది. అయితే ఈ సినిమా బాక్స్ ఆఫీస్ వద్ద ఇప్పటి వరకు కలెక్షన్లు బాగానే రాబట్టింది. దాదాపు 400 కోట్లకు పైగా వసూలు చేసినట్లు తెలుస్తోంది. అయితే ప్రభాస్ ఈ సినిమాతో ఓ అరుదైన ఘనత సాధించాడు. అది ఏంటంటే... యూఎస్ఏలో 3 మిలియన్ డాలర్ల మార్కును అందుకున్న సినిమాల్లో ప్రభాస్ సినిమాలే 4 ఉన్నాయి. యూఎస్ఏలో ఇప్పటివరకు మూడు మిలియన్ల డాలర్ మార్కును అందుకున్న సినిమాల్లో ప్రభాస్ ఆదిపురుష్ ఉంది. ఈ సినిమాతో ఆయన ఈ మార్కును అందుకున్న చిత్రాలు నాలుగు. బాహుబలి బాహుబలి 2 సాహో తర్వాత ఇప్పుడు ఆదిపురుష్ వచ్చి చేరింది. టాలీవుడ్ నుంచి ప్రభాస్ సినిమాలే నాలుగు నిలిచాయి. రామ్ చరణ్ సినిమాలు రెండు ఉండగా.. ఎన్టీఆర్ అల్లు అర్జున్ మహేష్ బాబుల సినిమాలు ఒక్కో సినిమా నిలిచింది. ఇదిలా ఉండగా ఈ సినిమా నుంచి జై శ్రీరామ్ ఫుల్ వీడియో సాంగ్ రిలీజ్ అయి ఆకట్టుకుంటుంది. అయితే దర్శకుడు ఓం రౌత్ రామాయణాన్ని తనకు నచ్చినట్లు చిత్రీకరించారని విమర్శలు వస్తున్నాయి. ఇక ఈ సినిమాను 550 కోట్ల రూపాయల బడ్జెట్ తో యూవీ క్రియేషన్స్ టి సిరీస్ రెట్రో ఫైల్స్ నిర్మించాయి.

# దహాద్ సిరీస్ హిట్టు పడ్డాక సోనాక్షిలో కొత్త జోష్



సోనాక్షి సిన్హా సరదా సముద్ర విహారం ఇప్పుడు అభిమానుల్లో విస్తృతంగా చర్చకు వచ్చింది. పాపులర్ ఐల్యాండ్ సీషెల్స్ (ఆఫ్రికా) లో సాహసోపేతమైన పర్యటనకు విచ్చేయాల్సిందిగా తన అభిమానులను టెంప్ట్ చేస్తూ ఓ వీడియోని సోనాక్షి షేర్ చేసింది. సోనాక్షి సిన్హా తన నెయిల్ బ్రాండ్ సోజీని ప్రమోట్ చేయడానికి తన బృందంతో కలిసి సీషెల్స్ కు బయలుదేరిందని సమాచారం. పనిలో పనిగా సీషెల్స్ కి బోలెడంత ప్రమోషన్ చేసింది. ఈ ప్రయాణంలో సోనాక్షి దూకుడు ఆనందం చూస్తుంటే మునుపెన్నడూ లేని జోష్ ఇప్పుడు తన బాడీ లాంగ్వేజ్ లో కనిపిస్తోందని అభిమానులు వ్యాఖ్యానిస్తున్నారు. సోనాక్షి సిన్హా ఇటీవలి వెబ్ షో దహాద్ విజయంతో చాలా ఆనందంగా దూసుకుపోతోంది. ఈ సిరీస్ ఆద్యంతం రఫ్ కాప్ పాత్రలో సోనాక్షి అద్భుతంగా నటించింది. ఇంతలోనే తన గోళ్ల రంగు బ్రాండ్ ను ప్రచారం చేయడంలో బిజీ అయిపోయింది. ముఖ్యంగా తన నెయిల్ పాలిష్ బ్రాండ్ సోజీని ప్రమోట్ చేయడంలో బిజీగా ఉంది. ఇటీవలే సీషెల్స్ కు వెళ్లి అక్కడ టూరిజానికి ప్రచారం చేయడమే గాక తన నెయిల్ పాలిష్ బ్రాండ్ ప్రచారంతోను డబుల్ ధమాకా ట్రీట్ ని ప్లాన్ చేయడం ఆసక్తికరం. ఓ అందమైన కొల్లాబ్ పోస్ట్ లో ఆమె బీచ్ దేశంలోని సుందరమైన ప్రదేశాలను అన్వేషిస్తూ కనిపించింది. ఈస్ట్ ఆఫ్రికన్ దేశాన్ని అన్వేషిస్తున్నప్పుడు తన సోషల్ మీడియా ఫాలోవర్ లను టీజ్ చేస్తూ కనిపించింది. అందమైన ఆహ్లాదకరమైన బీచ్ లకు పేర్గాంచిన సీషెల్స్ లో సోనాక్షి సిన్హా తన వేసవిని గడపడానికి వెళ్లింది. అక్కడ నిర్మలమైన జలాలను అన్వేషించడం తన బృందంతో కలిసి సాహస క్రీడలకు ప్రయత్నించడం ఈ వీడియోలో కనిపిస్తోంది. ఆదివారం నాడు సోనాక్షి ఇన్స్టాగ్రామ్లో తాను గడిపిన అన్ని వినోదాల ఫోటోలను షేర్ చేసింది. %సీషెల్స్ క్లుప్తంగా 3 అని క్యాప్షన్ ఇచ్చింది. దీనికి అభిమానులు స్పందిస్తూ లవ్లీ -బ్యూటిఫుల్ అంటూ కాంప్లిమెంట్లు ఇచ్చారు. అయితే తన నెయిల్ బ్రాండ్ ను ప్రమోట్ చేయడానికి సీషెల్స్ కు వెళ్లిన సోనాకు ఇది అంత ఆనందాన్ని కలిగించే యాత్ర కాదు. వాస్తవానికి సోనాక్షి విలేకరుల సమావేశానికి హాజరై ఆ దేశంలో తన ఉత్పత్తి సోజీని ప్రారంభించింది. తన బేబీ ఎంటర్ ప్రెన్యూర్ వెంచర్ ను ముందుకు తీసుకెళ్లడంతో పాటు దహాద్ నటిగా సోనాక్షి సిన్హా తన తదుపరి ప్రాజెక్ట్ ల గురించి మాట్లాడింది. నికితా రాయ్ -ది బుక్ ఆఫ్ డార్క్నెస్ తో పాటు బడే మియాన్ చోటే మియాన్ లోను నటిస్తోంది. ఇందులో అక్షయ్ కుమార్ - టైగర్ ష్రాఫ్ కథానాయకులుగా నటిస్తున్నారు.

# "ప్రాజెక్ట్ కే" లో జాయిన్ అయిన కమల్.?



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా నటించిన లేటెస్ట్ భారీ చిత్రం ఆదిపురుష్ చిత్రం తర్వాత ఇక అభిమానులు నెక్స్ట్ భారీ చిత్రాలు సలార్, ప్రాజెక్ట్ కే ల కోసమే ఆసక్తి గా ఎదురు చూస్తున్న సంగతి తెలిసిందే. మరి వీటిలో వరల్డ్ ప్రాజెక్ట్ "ప్రాజెక్ట్ కే" పై సెన్సేషనల్ హైప్ ఉంది. ఊహించని తారాగణంతో అంతకంతకూ గ్రాండ్ గా మారుతున్న ఈ సినిమాల్ రీసెంట్ గా లోకనాయకుడు కమల్ హాసన్ కూడా ఉన్నారని క్రేజీ రూమర్ కూడా వచ్చింది. ఇక లేటెస్ట్ గా అయితే కమల్ ప్రాజెక్ట్ కే షూటింగ్ లో ఇప్పుడు జాయిన్ అయ్యినట్టు గా తెలుస్తోంది. మరి కమల్ పోర్షన్స్ పై నాలుగు వారాల పాటుగా షూటింగ్ చేసే అవకాశం ఉందట. మరి ఈ ఇంట్రెస్టింగ్ అంశం పై మరింత క్లారిటీ రావాల్సి ఉంది. ఇక ఈ భారీ చిత్రానికి సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నాడు అలాగే వైజయంతి మూవీస్ వారు భారీ వ్యయంతో ఈ చిత్రాన్ని నిర్మాణం వహిస్తున్నారు.


## మాస్టర్ కీ టీవీ ఛానల్

**మీడియాలో స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి ఆహ్వానం**

**మీ వార్తకు మీరే యజమాని..!**

ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలలో ఉన్న టీవీ ఛానెల్స్ అన్నీ.. మూడు పొలిటికల్ పార్టీలుగా విడిపోయి వారు ఆయా పార్టీలకు అనుకూలమైన వార్తలను ప్రసారం చేస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోవటం లేదు.

ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్కరి మనోభావాలను, సమస్యలను ప్రతీ రోజు మీరు పంపిన యెడల వాటిని మా ఛానెల్ ద్వారా ప్రసారం చేయబోతున్నాం.

ప్రతి పౌరుడికి మీడియా ద్వారా ఎంపవర్ చేయడమే మా ధ్యేయం. ఈ సాధికారత వల్ల ప్రజలు తమ సమస్యల పట్ల చైతన్యం కలిగి సమాజ శ్రేయస్సుకు చేయూతనివ్వగలుగుతారు.

ఇందుకు మీకు కలిగే లాభాలు :
1. సొంత సమస్యలు గాని, ప్రజా సమస్యలు గాని పరిష్కారం అయ్యే మార్గాలు.
2. నాయకునిగా ఎదిగే అవకాశం
3. మీ ద్వారా వచ్చే ప్రకటనలపై 50 - డిస్కౌంట్.
4. మీ పెట్టుబడి ఎక్కువ రేట్లు అయ్యే అవకాశం.

**ఇందుకు మీరు చేయవలసిందల్లా వాటాదారునిగా చేరటమే.**

మీరు మీ కుటుంబ సభ్యులందరూ కలిపి స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి రూ. 2 లక్షలు అంతకు మించిన విలువ చేసే వాటాలు తీసుకోవాలి.

మీకు కావాలంటే 2026 వ సంవత్సరం తర్వాత మీ వాటాలను మార్కెట్లో తిరిగి అమ్ముకునే అవకాశం ఉంటుంది.

ప్రస్తుతం కేబుల్ టీవీ ఛానెల్ గా ఉన్న మాస్టర్ కీ టీవీ త్వరలోనే శాటిలైట్ ఛానెల్ గా మారనుంది.

పతి ఒక్కరినీ భాగస్వామ్యులు కావాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం. రాజ్యాధికార సాధనకు MAMలో భాగమైన మీడియాను బలోపేతం చేద్దాం.

రండి..! కదలి రండి..!

వివరాలకై సంప్రదించండి...

91549 58315 - 76600 27683


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.